

మీ బెదిరింపులకు భయపడేది లేదు..
మా దమ్మేంటో చూపిస్తాం..

బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ..

7లో




# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శుక్రవారం | 10 | నవంబర్ | 2023 | పేజీలు : 14




సత్తుపల్లి ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య నామినేషన్ సందర్భంగా పట్టణంలో బిఆర్ఎస్ శ్రేణుల ర్యాలీ...7లో



సిపిఎం అభ్యర్థులు యర్రా శ్రీకాంత్, తమ్మినేని వీరభద్రం నామినేషన్ల సందర్భంగా ఖమ్మంలో సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ...6లో

## పార్టీలు మారుతున్న నేతలతో... ప్రజల బేజారు

- ఎవరు ఏ పార్టీలోకి వెళ్తారో తెలియని గందరగోళం
- అటు వారు ఇటు... ఇటు ఉన్నవారు అటు
- పార్టీలు మారిన నేతలతో ఓటర్లు అయోమయం
- బుసలు కొడుతున్న అసంతృప్త నేతలు

మిగతా 11లో..

# పొంగులేటి ఇంట్లో ఐటీ సోదాలు



### ఏకకాలంలో ఐదు చోట్ల తనిఖీలు
### పొంగులేటి ఇంటి వద్ద ఉద్రిక్తత
### అభిమానుల, కాంగ్రెస్ కార్యకర్తల ఆందోళన

ఖమ్మం, నవంబర్ 9(మనం బ్యూరో): మాజీ ఎంపీ, కాంగ్రెస్ పాలేరు అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇళ్లలో, కార్యాలయాల్లో గురువారం తెల్లవారుజామున నుండి ఐటీ దాడులు జరిగాయి. ఖమ్మంలోనూ, కల్లూరు మండలం నారాయణపురంలో, హైదరాబాద్‌లో ఏకకాలంలో అధికారులు దాడులు చేపట్టారు. గురువారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఐటి అధికారులు మొత్తం 8 వాహనాల్లో వచ్చారు. పొంగులేటి కుటుంబ సభ్యులు, అనుచరుల నుండి సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

**కార్యకర్తల ఆందోళన**

పాలేరు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా గురువారం పొంగులేటి నామినేషన్ వేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో పొంగులేటి ఇళ్లల్లో, కార్యాలయాల్లో ఐటి సోదాలు జరుగుతున్నాయనే వార్త తెలియడంతో కార్యకర్తలు, అభిమానులు పొంగులేటి ఇంటి వద్దకు భారీగా చేరుకున్నారు. పది గంటల సమయంలో ఆందోళన చేశారు. పొంగులేటి నామినేషన్ వేస్తారా లేదా అనే ఆందోళనలో కార్యకర్తలు ఉన్నారు. చివరకు ఐటీ అధికారులు కేవలం రెండు గంటలు మాత్రమే నామినేషన్ వేసేందుకు సమయం ఇచ్చారు. దీంతో వెంటనే పొంగులేటి భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసిన 14లో..

## నిర్బంధాలతో ఎన్నికల్లో గెలవలేరు..

- –ఓటమి భయంతోనే ఐటి దాడులు..
- –పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి..
- –భారీ ర్యాలీతో వెళ్లి నామినేషన్ దాఖలు
- –నామినేషన్‌కు తుమ్మల హాజరు

4లో

## కొండను తవ్వి... ఎలుకనూ పట్టలేకపోయారు...

ఐటి సోదాలపై పొంగులేటి వ్యాఖ్య..14లో

# మధిర నియోజకవర్గం నా ప్రాణం

- నియోజకవర్గ అభివృద్ధి నా ఊపిరి
- ఊపిరి ఉన్నంతవరకు నియోజకవర్గ అభివృద్ధికి పరితపిస్తూనే ఉంటా
- మరియమ్మను చంపినప్పుడు ఏం చేశావు? ఎక్కడున్నావ్?
- మధిరకు పాలించేవాడైనా? ప్రశ్నించేవాడైనా? ఉండాలి
- సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క



**మధిర, నవంబర్ 9(మనం న్యూస్):** మధిర నియోజకవర్గం నా ప్రాణం. నియోజకవర్గ అభివృద్ధి నా ఊపిరి.ఊపిరి ఉన్నంతవరకు మధిర నియోజకవర్గ అభివృద్ధికి పరితపిస్తూనే ఉంటాను. మధిర నియోజక వర్గానికి పాలించేవాడైనా కావాలి. ప్రశ్నించేవాడైనా కావాలి అటు ఇటు కానటువంటి వారు మధిరకు అవసరం లేదని' సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. గురువారం మధిర నియోజకవర్గం లో సిపిఐ తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి భట్టి విక్రమార్క నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాల నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు తిరిగి అక్కడ నుంచి రెడ్డి గార్డెన్ వరకు జన సునామీని తలపించే విధంగా దాదాపుగా 25 వేల మందితో భారీ ర్యాలీ కొనసాగింది. కదిలి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తల తో మధిర పట్టణ పురవీధులు కిక్కిరిసిపోయాయి. దాదాపు కిలోమీటర్ పైగా ఉన్న ర్యాలీ విజయోత్సవ ర్యాలీని తలపించిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర మాజీమంత్రి, ఎన్నికల పరిశీలకులు అవినాష్ వజహర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్డి గార్డెన్ వద్ద జరిగిన సభలో ప్రజలను ఉద్దేశించి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడారు.పాలించే వానిగా ఉండి నేను డిప్యూటీ స్పీకర్ గా మధిర నియోజకవర్గ 14లో..

# రోడ్డెక్కిన పోలంపల్లి విద్యార్థులు

- సెలవులో ప్రధానోపాధ్యాయుడు
- ఆలస్యంగా మరో ఉపాధ్యాయుడు
- విద్యార్థులకు దిక్కెవరు
- తల్లిదండ్రుల నిలదీత

**కారేపల్లి రూరల్, నవంబర్ 9 (మనం న్యూస్);** పాఠశాలకు ఉపాధ్యాయులు రాకపోవడంతో రోడ్డెక్కిన సంఘటన గురువారం మండల పరిధిలోని పోలంపల్లిలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని పోలంపల్లి పాఠశాలలో వివిధ తరగతులలో 14 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న వీరు నాయక్ సెలవు లో ఉన్నారు. ఇక్కడే పనిచేస్తున్న మరొక ఉపాధ్యాయుడు సుందర్ పాఠశాలకు ఆలస్యంగా రావడంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేసి రోడ్డుపైనే బైఠాయించారు. సుమారు 10 గంటల తరువాత సుందర్ అనే ఉపాధ్యాయుడు పాఠశాలకు చేరుకోవడంతో తల్లిదండ్రులు, గ్రామస్తులు నిలదీశారు. గత మూడు రోజులుగా ఇదేవిధంగా పాఠశాలకు సమయపాలన లేకుండా వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేయడంతో, రెండు రోజుల క్రితం ద్విచక్ర వాహన ప్రమాదం జరిగిందని ఆ కారణంగా వైద్యశాలకు వెళ్లి రావడంతో ఆలస్యం జరిగిందని ఇలా మరొకసారి పునరావృతం కాకుండా చూసుకుంటానని ఉపాధ్యాయుడు సుందర్ తల్లిదండ్రులకు నచ్చ చెప్పాడు. విషయం తెలుసుకున్న ప్రధానోపాధ్యాయుడు వీరు నాయక్ హుటాహుటిన పాఠశాలకు చేరుకున్నారు. తాను సెలవు పై వెళ్ళానని అధికారికంగా ఈ విషయాన్ని మండల విద్యాశాఖ అధికారి సైతం తెలిపినట్లు వీరు నాయక్ పేర్కొన్నారు. దీంతో పాఠశాలలో పిల్లలకు కనీస విద్యా రాలేదని వీరు నాయక్ ను విద్యార్థులు తల్లిదండ్రులు నిలదీశారు. అటువంటిదేమీ లేదని కావాలంటే పాఠశాల తరగతి గదులను, విద్యార్థులను ప్రయోగాత్మకంగా పరిశీలించాలని తల్లిదండ్రులను ప్రధానోపాధ్యాయుడు వీరు నాయక్ కోరారు. సుమారు అర గంటకు పైగా విద్యార్థులు తల్లిదండ్రులు రోడ్డుపైనే బైఠాయించారు. ఇదే విధంగా కొనసాగితే ఈ విషయాన్ని ఇంతటితో వదిలేది లేదని జిల్లా విద్యాశాఖ అధికారి తీసుకుని వెళ్తామని తల్లిదండ్రులు హెచ్చరించారు. ఉపాధ్యాయులు మరొకసారి ఇలా జరగకుండా చూసుకుంటామని సర్ది చెప్పడంతో నిరసన విరమించి తరగతి గదులకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల, తల్లిదండ్రులు, గ్రామస్తులు పునెం శివరాం,వీరాస్వామి, అంజన్ రావు, ప్రభాకర్,శివ, కోటేశ్వరరావు,రజిత, మీన, కళావతి తదితరులు పాల్గొన్నారు.



# విధుల పట్ల అలసత్వం వహిస్తున్న అంగన్వాడి ఉపాధ్యాయురాలు

- గుడ్డు సరిగా అందడం లేదు
- చిన్నారుల తల్లిదండ్రుల ఆరోపణ

**కారేపల్లి రూరల్, నవంబర్ 9 (మనం న్యూస్);** చిన్నారులను పట్టించుకోవాల్సిన అంగన్వాడి ఉపాధ్యాయురాలు సమయపాలన పాటించకుండా ఇష్టారీతిన విధులు నిర్వహిస్తున్నారని చిన్నారుల తల్లిదండ్రులు ఆరోపించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని పోలంపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలోని అంగన్వాడీ కేంద్రం లో విధులు నిర్వహిస్తున్న వెంకటలక్ష్మి అనే ఉపాధ్యాయురాలు ఇష్టా వచ్చినట్టు విధులు నిర్వహిస్తుందని సమయపాలన సరిగా పాటించడం లేదని చిన్నారుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. గుడ్డు సైతం సరిగా అందడం లేదని తెలిపారు. ఈ విషయమై ఉపాధ్యాయురాలిని వివరణ అడగగా అటువంటిదేమీ లేదని ప్రస్తుతం ఎన్నికల విధులు సైతం ఉండడంతో ఒకటి రెండు రోజులు ఇబ్బంది కలిగిందని, విధులను నిర్వహించడంలో అలసత్వం ఏమాత్రం ప్రదర్శించడం లేదని తెలిపారు. ఈ విషయమై సూపర్వైజర్ పుష్పను సంప్రదించగా ఇటీవల కాలంలోనే అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడానని తన దృష్టికి ఏమీ రాలేదన్నారు. తక్షణమే పూర్తి వివరాలు సేకరించి చిన్నారులకు ఇబ్బందులు కలగకుండా చూస్తానని పేర్కొన్నారు.కార్యక్రమంలో పూనెం శివరాం, కుమార్,వీరస్వామి, అంజన్ రావు, ప్రభాకర్, కోటేశ్వరరావు, రజిత, మీనా, కళావతి తదితరులు ఉన్నారు.



# మోడల్ కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు

**ఖమ్మం రూరల్, నవంబర్ 8(మనం న్యూస్):** శాసనసభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ కేంద్ర ఏర్పాటులో భాగంగా ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ గ్రామంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలల భవనంలో ఏర్పాటుచేసిన మోడల్ కౌంటింగ్ కేంద్రాన్ని ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు తుషార్ కాంత మహంతి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి గురువారం పరిశీలించారు. ఇవిఎం స్ట్రాంగ్ రూమ్ ను చూసి, ఎన్ని వరసల్లో ఎన్ని ఇవిఎం లు భద్రపర్చునది అడిగి తెలుసుకున్నారు. కిటికీలు ఇటుకలతో పూర్తిగా మూసివేసింది, లేనిది పరిశీలించారు. మోడల్ కౌంటింగ్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారి టేబుల్, పోస్టల్ బ్యాలెట్ టేబుల్, ఏజంట్ల టేబుళ్ల పరిశీలించారు. లెక్కింపు కొరకు ఏర్పాటుచేసిన 14 టేబుళ్ల, రాజకీయ పార్టీల ఏజెంట్లు చూడడానికి వీలుగా ఏర్పాటుచేసిన బ్యారికేట్, టేబుళ్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ నుండి కౌంటింగ్ కేంద్రానికి ఇవిఎం ల రవాణా, రిటర్నింగ్ అధికారి, ఇతర అధికారుల ప్రవేశం, అభ్యర్థుల, అభ్యర్థుల ఏజెంట్ల ప్రవేశాలను పరిశీలించారు. కళాశాల భవనంలో గ్రౌండ్ ఫ్లోర్ లో 2, మొదటి అంతస్థులో 3 నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ పరిశీలకునికి వివరించారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు భద్రత, ఇవిఎం ల కదలికలు, సిబ్బంది, అభ్యర్థులు, అభ్యర్థుల ఏజెంట్ల కదలికలపై చేపట్టాల్సిన చర్యల గురించి సూచనలు చేశారు. అనంతరం కళాశాలలో ఏర్పాటు చేసిన పాలేరు నియోజకవర్గ స్ట్రాంగ్ రూమ్, రిషిప్షన్ కేంద్రం భద్రతా ఏర్పాట్లను ఎన్నికల సాధారణ పరిశీలకులు, కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ ద్వారం సీల్, తాళాలను పరిశీలించారు. 24 గంటలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సిసి కెమెరాలను గమనిస్తూ ఉండాలన్నారు. అదనంగా మరో సీసీటీవీ ని ఏర్పాటుచేయాలన్నారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఎడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, ఏఇఇ విశ్వనాథ్, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, అధికారులు తదితరులు ఉన్నారు.



# ఓటమి భయం ఐటీ దాడులు

**డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్**



**ఖమ్మం, నవంబర్ 9(మనం న్యూస్):** ఓటమి భయంతో బి ఆర్ ఎస్,బిజెపి కుమ్మక్కై రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకుల ఇండ్లపై, కార్యాలయాలపై ఐటీ దాడులు చేయిస్తున్నదని, ఇలాంటి పిరికిపంద చర్యలు మానుకోవాలని, దీన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని పొంగులేటి ప్రధాన అనుచరుడు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ వ్యాఖ్యానించారు. ఈ దాడుల వలన కాంగ్రెస్ కార్యకర్తలు భయపడరని, ఇంకా ఎన్ని కుట్రపూరిత మోసాలు చేసినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరు అన్నట్లుగా పొంగులేటి శీనన్న గెలుపుని కాంగ్రెస్ పార్టీ గెలుపునికూడా బి ఆర్ఎస్ ప్రభుత్వం ఆపలేదన్నారు. ఏదైనా ఉంటే ఎన్నికల రణక్షేత్రంలో తేల్చుకోవాలని, ప్రజల తీర్పును శిరసా వహించాలని, అంతేకానీ ఇలాంటి పిరికిపంద చర్యలు మానుకోవాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, బమ్మిడి శ్రీనివాస్, మేకపోతుల దొడ్డ గురవయ్య మహేష్, బండి ఉపేందర్, బండి లక్ష్మీనర్సు, మచ్చ శాఖ సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, బానోత్ నరసింహ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# బీఎస్పీ నాయకుల విస్తృత ప్రచారం

**ఏన్కూరు, నవంబర్ 9(మనం న్యూస్):** ఏన్కూరు మండలంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు.



గురువారం మండల పరిధిలోని తిమ్మరావుపేట, రాజలింగాల, ఆరికాయలపాడు, శ్రీరాంగిరి, లచ్చగూడెం గ్రామాల్లో పార్టీ మండల అధ్యక్షుడు యంగల నరేష్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోను ఓటర్లకు వివరించారు. బహుజనుల రాజ్యాధికారం కోసం బీఎస్పీ పార్టీని ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దంసలపుడి ప్రసాద్, వెంకట్, రమేష్, రాకేష్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

# న్యాయ సేవా దినోత్సవం



**మధిర, నవంబర్ 9(మనం న్యూస్):** న్యాయ సేవ దినోత్సవాన్ని పురస్కరించుకొని మధిర కోర్టు జడ్జి కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో మండల న్యాయ చైతన్య సదస్సును గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క బడుగు, బలహీన వర్గాల, పేద ప్రజలకు ఉచితంగా న్యాయం అందే విధంగా (మండల లీగల్ సర్వీస్ అథారిటీ ) 1995 సంవత్సరం నవంబర్ 9 వ తారీఖున ఈసంస్థను ఏర్పాటు చేశారని వారు తెలియజేశారు. సంస్థ ద్వారా బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన వారు న్యాయపరమైన సేవలను పొందేందుకు అవకాశాలు కల్పించబడ్డాయని జడ్జి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మధిర సీనియర్ న్యాయవాదులు, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు కోట. వెంకట్, కె.వి.ఆర్, యశోద,నిస్సి, భవాని, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన గెలుపుకు కృషి చేస్తాం

..ముఖ్య కార్యకర్తల సమావేశంలో రంగాకిరణ్

**పాల్వంచ, నవంబర్ 9(మనం న్యూస్ ):** పాల్వంచ శ్రీనగర్ కాలనీ లోని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు స్వగృహం లో బీజేపీ పట్టణ అధ్యక్షులు మానుపురి ప్రభాకర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు కెవి రంగాకిరణ్ హాజరైనారు. నూతనంగా జిల్లా అధ్యక్ష బాధ్యతలు తీసుకున్న కెవి రంగాకిరన్ ను బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సన్మానించారు. రంగాకిరణ్ మాట్లాడుతూ..బీజేపీ పార్టీ ఆదేశాల మేరకు బీజేపీ పార్టీ పొత్తులో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గం శాసన సభ సీటు జనసేన పార్టీ కి వెళ్ళింది కనుక ఈ నియోజకవర్గం లోని బీజేపీ ప్రతి నాయకుడు కార్యకర్త జనసేన తో కలసి పని చేసి ఉమ్మడి అభ్యర్థి ని గెలిపించాలని అన్నారు.బీజేపీ పార్టీ అంటేనే ఒక క్రమ శిక్షణ కలిగిన పార్టీ అని పార్టీ ఏది ఆదేశిస్తే పార్టీ లోని ప్రతి ఒక్కరు తూచ తప్పకుండ పాటించాలని కోరారు.ఈ రాష్ట్రం లో ఈ నియోజక వర్గం లో జరుగుతున్న ప్రజా వ్యతిరేక పాలన పోవాలంటే ఖచ్చితంగా ఈ రాష్ట్రము లో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడాలని అన్నారు. బీజేపీ పార్టీ లో ఒక కార్య కార్యకర్తకు ఉన్న విలువ ఇతర పార్టీ లో నాయకులకు కూడ ఉండదని అన్నారు.బీజేపీ బీసీ ముఖ్యమంత్రి ని ప్రకటించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ దేశం నరేంద్ర మోడీ గారి నాయకత్వం లో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, రేపు రాష్ట్రము లో బీజేపీ పార్టీ ని గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వ సహాయం తో తెలంగాణ రాష్ట్రం కూడా ఇంకా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ రాష్ట్రము లో కాంగ్రెస్,టీడీపీ, తెరాస(బీ ఆర్ ఎస్ ) ప్రభుత్వాలను చూసినారు. ఒక్క సారి బీజేపీ కి అవకాశం కల్పిస్తే అవినీతి రహిత పాలన అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి శ్రీనివాస్,ఎస్సి మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి చింతల చెర్వు శ్రీనివాస్,జిల్లా అధికార ప్రతినిధి జైన్,ఎస్సి మోర్చ రాష్ట్ర కమిటీ సభ్యులు కటికల రంజిత్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాపాక రమేష్,మండల ప్రధాన కార్యదర్శులు బండి నాగ వీరయ్య ,రమేష్,ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు గంధం ప్రసాద్ గౌడ్,ఓబీసీ జిల్లా కోశాధికారి జల్లారపు శ్రీను, యువమోర్చ జిల్లా ఉపాధ్యక్షులు మాదారపు లక్ష్మణ్,గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ ,ఓబీసీ పట్టణ అధ్యక్షులు మురళి,గిరిజన మోర్చ పట్టణ అధ్యక్షులు భట్టు గాంధీ ,అలువాల సందీప్, బత్తుల వెంకటేశ్వర్లు,నరేష్ గౌడ్ ,వెంకన్న,కళ్యాణ్ ,విజయ్ ,హాథిరామ్ ,అశోక్ ,ప్రసాద్ మధు,సాగర్ పాల్గొన్నారు.



# వలస ఆదివాసుల సమస్యలను వివిధ పార్టీల మేనిఫెస్టోలో చేర్చాలి

... పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇవ్వాలి ...న్యూడెమోక్రసీ మహిళా నేత ఉమ




**పాల్వంచ, నవంబర్ 9(మనం న్యూస్):** వలస ఆదివాసుల సమస్యలను పరిష్కరించాలని న్యూ డెమోక్రసీ భద్రాచలం డివిజన్ నాయకురాలు వీరమళ్ళ ఉమ డిమాండ్ చేసారు. ఏజన్సీ వాసుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్న హామీ వివిధ పార్టీలు ఇవ్వాలని వారి సమస్యలపై మేనిఫెస్టోలో చేర్చాలని, ఈ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు అవుతున్న వలస ఆదివాసులకు మాత్రం స్వతంత్రం రానట్టుగానే పాలకులు పరిపాలన కొనసాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పాల్వంచ మండలంలో మల్లారం, చిరుతంపాడు గ్రామాల్లో గురువారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఎన్నో దశాబ్దాలుగా ఇక్కడికి వచ్చి పోడు కొట్టుకొని జీవనం కొనసాగిస్తున్న వలస ఆదివాసీల పట్ల ఇంకా ఈ ప్రభుత్వాలు వివక్షత చూపిస్తున్నాయని వివక్షతను విడనాడి వారి సమస్యల కోసం ఈ పార్టీలో కృషి చేయాలని,వారి సమస్యలను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని వారన్నారు.ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూములను హరితహారం పేరుతో ఫారెస్టు యంత్రాంగం భూములను ఆక్రమించుకొని ట్రొొచ్లు వేసిందని, అడిగిన వారిపై అక్రమ కేసులు, నిర్బంధం విధించిందని అన్నారు.వలస ఆదివాసీలను ప్రభుత్వాలు అధికారులు ఒక ఓటు బ్యాంకు గానే చూస్తున్నారు, తప్పితే వారి సమస్యల కోసం పరిష్కరించే దశలో పాలకులు కృషి చేయడం లేదని వారన్నారు. వారికి ఇప్పటివరకు కుల,ఆదాయ ధ్రువ పత్రాలు ఇవ్వట్లేదని అడిగితే బెదిరిస్తున్నారని అలాగే ఆదివాసీ కుగ్రామాలకు విద్య,వైద్యం,విద్యుత్తు,రవాణా కరువైందని అన్నారు. ఈసారి ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇస్తేనే గ్రామాలలో రానిస్తామని అన్నారు.వలస ఆదివాసులపై ఉద్యమకారులపై పెట్టిన పోడు భూముల కేసులు ఎత్తివేయాలని, వారు కొట్టుకున్న భూమికి పట్టాలు ఇవ్వాలని, గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని, వారి అభివృద్ధి కోసం ఐటిడిఏ ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు.భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన వీళ్ళకి స్వాతంత్రం రానట్టుగానే పాలకులు చేస్తున్నారని అన్నారు. ఎన్నో దశాబ్దాలుగా వెలివేయబడ్డ గ్రామాలని ఆ గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.తక్షణమే వివిధ పార్టీలు ఈ ఎన్నికలలో వలస ఆదివాసుల సమస్యలను పరిష్కరింప చేస్తామని హామీతో పాటు వారి సమస్యలను మేనిఫెస్టోలో చేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు వీరమల్ల మల్లయ్య,గణేష్,సమ్మయ్య, మంగయ్య, సురేష్,మనోజ్ ,రాము,జ్యోతి, లక్ష్మి,సీతమంగమ్మ, దుర్గమ్మ,పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.'

# యడవల్లి మద్దతు కోరిన కూనంనేని

**పాల్వంచ, నవంబర్ 9మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఎడవల్లి కృష్ణను సీపీఐ మద్దతు కోరింది. గురువారం పాల్వంచలోని యడవల్లి గృహానికి సీపీఐ అభ్యర్థి సాంబశివరావు, ఆ పార్టీ నేతలు వెళ్లారు. యడవల్లి కృష్ణ తో బేటీ అయ్యారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు తెలిపిన సీపీఐ కి సహకరించాలని కోరారు. ఈ బేటీలో సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాష, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, నరాటీ ప్రసాద్, సాయిబాబా, పూర్ణచంద్రరావు, నహీమ్ ఖురేషి తదితరులున్నారు.



## కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు



**మధిర, నవంబర్9(మనం న్యూస్):** మధిర నియోజకవర్గానికి సంబంధించి అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు సంబంధించిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే అభ్యర్థులు గురువారం తమ నామినేషన్లు దాఖలు చేశారు. ముందుగా లింగాల కమల్ రాజు కుటుంబ సమేతంగా పలు దేవాలయాల్లో పూజ కార్యక్రమాలను ముగించుకొని తను ఎప్పుడు చెప్పుకున్నట్లుగానే అది సామాన్యుడిగా ఏమీ లేకుండా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో మూడు సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి గణేష్ కు అందజేశారు. మధిర నియోజకవర్గ నుండి తరలివచ్చిన కాంగ్రెస్ అభిమానుల జన సందోహం మధ్య భారీ ర్యాలీతో తన సీఎల్పీ హోదాకు తగ్గట్టుగా మేళ తాళాల మధ్య ప్రచార రథంతో వచ్చిన సీఎల్పీ భట్టి విక్రమార్క నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తన నామినేషన్ను రిటర్నింగ్ అధికారి గణేష్ కు అందజేశారు.

## పోక్సో కేసులో నిందితుడికి జైలు శిక్ష

**కారేపల్లి, నవంబర్ 9 (మనం న్యూస్);** పోక్సో కేసులో నిందుతుడికి మూడు సంవత్సరాల జైలు శిక్షతోపాటు, 20వేల రూపాయల జరిమాను విధించినట్లు గురువారం కారేపల్లి ఎస్సు పుష్పాల రామారావు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సు పుష్పాల రామారావు తెలిపిన వివరాల ప్రకారం కారేపల్లి గ్రామానికి చెందిన అంగడి రామకృష్ణ వృత్తిరీత్యా పెయింటింగ్ పనులకు వెళుతుంటాడని, 2021 సంవత్సరం మూడేళ్ల పాపను శారీరకంగా వేధింపులకు గురి చేసాడని పాప తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేశామనారు. దర్యాప్తు అనంతరం ఆధారాలు పరిశీలించిన ఒకటవ అదనపు జిల్లా సెషన్స్ న్యాయధికారి ఉమారాణి ఫిర్యాదు రుజువు కావడంతో నిందితుడు అంగిడి రామకృష్ణకు మూడేళ్ల జైలు శిక్షతోపాటు 20వేల రూపాయల జరిమానాను విధిస్తూ తీర్పు వెలువరించినట్లు పేర్కొన్నారు.

## కందాల ఉపేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ దీపిక ఇంటింటి ప్రచారం



**కూసుమంచి, నవంబర్ 9(మనం న్యూస్) :** బిఆర్ఎస్ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ గోరీలపాడు తండలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని కుమార్తె దీపిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 30వ తారీఖున జరుగనున్న ఎన్నికల్లో స్థానికుడైన కందాల ఉపేందర్ రెడ్డి ని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవాలని గిరిజన ప్రజలకు విజ్ఞప్తి చేశారు, మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ ,మాజీ మండల పార్టీ అధ్యక్షులు చాట్ల పరశురాం ,కో ఆప్షన్ సభ్యులు ఆలీ, స్థానిక సర్పంచ్ బానోతు సరస్వతి, గ్రామ శాఖ అధ్యక్షులు తేజ శ్రీనివాస్ నాయక్, జీవన్ లాల్ ,గోపి, పెరుగు సైదా బాబు ,చోటు, గిరిజన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాక్ పోలింగ్ భేష్:జిల్లా కలెక్టర్ ప్రియాంక



**పాల్వంచ, నవంబర్9(మనం న్యూస్):** మున్సిపల్ పరిధి బొల్లోరిగూడెం ఉన్నత పాఠశాలలో గురువారం మాక్ పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ నిర్వహణ ను జిల్లా కలెక్టర్ ప్రియాంక అల పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేసారు. ఓటర్ కు విశ్వాసం కలిగేలా ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు పోలింగ్ నిర్వహణ చేపట్టాలన్నారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ నాగరాజు, మున్సిపల్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# నిర్బంధాలతో ఎన్నికల్లో గెలవలేరు..

...ఓటమి భయంతోనే కాంగ్రెస్ నేతలపై ఐటి దాడులు..
...పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి..
...భారీ ర్యాలీతో వెళ్లి నామినేషన్ దాఖలు
...నామినేషన్ కు హాజరైన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు..



**ఖమ్మం, నవంబర్ 9(మనం బ్యూరో):** నిర్బంధాలు, ఐటి దాడులతో కాంగ్రెస్ గెలుపును ఆపలేరని, తద్వారా విజయం సాధించలేరని మాజీ ఎంపీ, పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తన క్యాంపు కార్యాలయం నుండి భారీ ర్యాలీగా వెళ్లి ఖమ్మం రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావుతో కలిసి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. గురువారం తెల్లవారుజామున 3 గంటల నుండి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సంబంధించిన నివాసాలపై ఈడీ, ఐటి దాడులు ప్రారంభమయ్యాయి. ఉదయం 10.30 గంటలకు నామినేషన్ ప్రక్రియ ఉంటుందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముందే ప్రకటించిన విషయం తెలిసిందే. అకస్మాత్తుగా గురువారం ఉదయం 3 గంటల సమయంలో ఐటి అధికారులు సోదాలు నిర్వహించేందుకు రావడంతో కాంగ్రెస్ శ్రేణులు పొంగులేటి అభిమానులు తీవ్ర అయోమయానికి గురయ్యారు. ఉదయం ఏడు గంటలకు పార్టీ శ్రేణులు ఐటీ దాడులను నిరసిస్తూ శ్రీనివాస్ రెడ్డి నివాసం వద్ద ఆందోళనకు దిగారు. దీంతో ఆ ప్రాంతం జన సంద్రోహంతో ఆందోళన భరితంగా మారింది. ఎట్టకేలకు 10.40 గంటలకు ఐటి అధికారులు శ్రీనివాస్ రెడ్డిని నామినేషన్ దాఖలు చేసేందుకు వెళ్లవలసిందిగా అనుమతించడంతో కాంగ్రెస్ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నాయి. అనంతరం శ్రీనివాస్ రెడ్డి తన అభిమానులతో కలిసి రోటరీ నగర్, ఇందిరానగర్, ఇల్లందు క్రాస్ రోడ్, జడ్పీ సెంటర్ మయూరిసెంటర్, ఫ్లైఓవర్ బ్రిడ్జి కాలవోడ్డు మీదుగా రూరల్ ఎమ్మార్వో కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ తుమ్మల నాగేశ్వరావు తో కలిసి పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ ఐ టి అధికారులు తనపై దాడి చేస్తాయని ముందే చెప్పిన విషయాలు గుర్తు చేశారు. బీఆరెఎస్ ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుందని అందుకే బీజేపీతో కలిసి కాంగ్రెస్ శ్రేణులపై దాడులు నిర్వహిస్తుందని విమర్శించారు. సోదాలకు తాము భయపడేది లేదని తాము ఎలాంటి తప్పు చేయనప్పుడు భయపడాల్సిన అవసరం ఏమాత్రమూ లేదని ఈ సందర్భంగా పొంగులేటి ధీమా వ్యక్తం చేశారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తదనంతరం ఆరు గ్యారెంటీలు అమలు చేసి ప్రజలందరికీ మరింత చేరువ అవుతుందని పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ కొనసాగిస్తున్న అసమర్థ పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పాలనకు బీజం వేయాలని తద్వారా ఇందిరమ్మ పాలనను సాధించుకోవాలని పొంగులేటి కోరారు. పొంగులేటి వెంట టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేను బెదిరించానని నిరూపిస్తే...

**... రాజకీయాల నుండి వైదొలుగుతా...**
**... ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు**
**...గాంధీచౌక్‌లో రోడ్ షో**



**ఖమ్మం, నవంబర్ 9(మనం బ్యూరో):** నేను ఫలానా వారిని బెదిరించానని నిరూపిస్తే మహాత్మా గాంధీ సాక్షిగా రాజకీయాల నుంచి వైదొలుగుతానని మాజీ మంత్రి, కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు సంచనల ప్రకటన చేశారు. ఖమ్మం నగరంలోని 36 వ డివిజన్ గాంధీ చౌక్ ప్రాంతంలో గురువారం తుమ్మల రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ నడయాడిన ప్రాంతం ఇది,స్వాతంత్ర పోరాటంలో భాగంగా ఈ ప్రాంతంలో అహింసా పోరాటం గురించి గాంధీ చైతన్యం చేశారు. గాంధీ నడయాడిన ప్రాంతంలో అప్రజాస్వామికంగా బెదిరించి షాప్ లు బంద్ చేయించారని, వ్యాపారాలు బంద్ చేయాలని బెదిరించారని ఆరోపించారు. దుకాణాలు మూపిస్తే బాక్స్ లు మూసుకోవని, మీ బటన్ లు ఆగవు...చేతి గుర్తుపై మీరు అనుకున్న దానికంటే ఎక్కువగా నొక్కుతారని అన్నారు. నలబై ఏళ్ల రాజకీయ జీవితం లో ఇంత అరాచక అవినీతి పాలన చూడలేదన్నారు. అక్రమంగా సంపాదించిన మట్టి డబ్బులు....ఇసుక డబ్బులు, ఆఖరికి బ్రాందీ షాప్ ల దగ్గర వసూళ్లు చేసిన సంస్కృతి ఈ దరిద్రపు నాయకులకు ఉందన్నారు. నేను ఏనాడూ ఛాంబర్ ఆఫ్ కామర్స్ లో, వ్యాపారాల్లో వేలు పెట్టలేదన్నారు. తలుపులు మూసుకొని ఎన్నాళ్ళు బతుకుతారని, భయపెట్టి గెలవాలని చూస్తున్న నేతలను తరమి కొట్టాలని పిలుపునిచ్చారు. సిపిఐ నేతలను కలిసిన తుమ్మల గురువారం ఉదయం మాజీ మంత్రి వర్యులు, ఖమ్మం అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరావు సీపీఐ పార్టీ జిల్లా కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ ముఖ్య నాయకుల తుమ్మల నాగేశ్వరావుకు సాదర స్వాగతం పలికారు. ఆ తరువాత వారితో సమావేమై వారి మద్దతు కోరారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో,రాష్ట్రంలో నెలకొని ఉన్న అరాచక పరిస్థితుల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ,సీపీఐ పార్టీ కలిసి పని చేయడం చారిత్రక అవసరమన్నారు. మరో ఇరువై రోజులు సమయం వుందని ఇరు పార్టీల నాయకులు,కార్యకర్తలు ఏటువంటి అరమరికలు లేకుండా కలిసి పనిచేసి వుమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది సీట్లు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పోటీ ప్రసాద్ మాట్లాడుతూ పొత్తు ప్రకారం తాము పని చేస్తామన్నారు. ఈ సమావేశంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావేద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి, మానుకొండ రాధా కిషోర్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, మహ్మద్ మౌలానా, జమ్ముల జితేందర్ రెడ్డి, యర్రా బాబు,యస్. కె.జానిమియా, సిద్ధినేని కర్ణకుమార్, కొండపర్తి గోవిందరావు తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న సర్పంచ్ రమేష్

**– ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళకు ఆర్థిక సహాయం**



**పాల్వంచ, నవంబర్ 9(మనం న్యూస్):** మండల పరిధిలోని దంతేలబోర ఎస్సీ కాలనీ గ్రామానికి చెందిన నల్లమోతుల జ్యోతి గత కొన్ని ంో జు ల ం గా అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న ఆ గ్రామ సర్పంచ్ గద్దల రమేష్ గురువారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జ్యోతి దగ్గరకు వెళ్లి పరామర్శించారు.ఆపరేషన్ నిమిత్తం నాలుగు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధర్య పడొద్దు అండగా నేనుంటా అని భరోసా నిచ్చారు. ఆసుపత్రిలో అయ్యే ఖర్చు అంతా నేనే భరిస్తానని వారికి హామీ ఇచ్చారు. కాగా రమేష్ ఆసుపత్రిలో ఎవరైనా ఆపదలో ఉంటే నేనున్నా అని ముందుకొచ్చి నిరుపేద కుటుంబానికి భరోసానిచ్చి మానవత్వం చాటుకుంటున్న సర్పంచ్ గద్దల కు పలువురు ప్రశంసిస్తున్నారు.

## కాంగ్రెస్ దోబూచులాట పై యడవల్లి ఫైర్

**కార్యకర్తల నిర్ణయమే శిరోధార్యం**

**భవిష్యత్ కార్యాచరణ త్వరలో ప్రకటిస్తా**



**పాల్వంచ, నవంబర్ 9(మనం న్యూస్ ):** కార్యకర్తల అభీష్టం మేరకు త్వరలో తన అభిప్రాయాన్ని ప్రకటిస్తానని టిపీసీసీ కార్యదర్శి యడవల్లి కృష్ణ పేర్కొన్నారు. గురువారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడారు.5ఏళ్లుగా జీవచ్ఛవాలు డిగిన కాంగ్రెస్ కు నియోజక వర్గంలో జీవం పోసింది తానేనని స్పష్టం చేసారు. కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, పొత్తుల పేరుతో సీపీఐ కి కేటాయించడం పై అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు జీర్ణించుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.తనకు సీటు కేటాయింపులో కాంగ్రెస్ పెద్దలు దో బూచులాట ధోరణి ప్రదర్శించారని పేర్కొన్నారు. బారాసా లో చేరుతారనే ప్రచారం సామాజిక మాధ్యమాల్లో హల్ చల్ చేసిన నేపథ్యంలో పార్టీ మారతారనే ప్రచారం పై విలేకరులు ప్రశ్నలు గుప్పించారు. అలాంటిదేం లేదని పేర్కొన్న యడవల్లి కార్యకర్తల నిర్ణయం మేరకు భవిష్యత్ కార్యాచరణ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరయ్య చౌదరి, గద్దల రమేష్, వెంకన్న, రంగారావు, చారి, మల్లిఖార్జున్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే స్థానానికి 5 నామినేషన్లు దాఖలు



**మధిర, నవంబర్9(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రా లో జరుగుతున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో మధిర నియోజకవర్గానికి సంబంధించి అసెంబ్లీ స్థానానికి గురువారం ఐదు నామినేషన్లు దాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారి గణేష్ తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మల్లు భట్టి విక్రమార్క, బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కమల్ రాజు, బీఎస్పీ పార్టీకి చెందిన మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా శారద, సిపిఎం మధిర నియోజకవర్గ అభ్యర్థిగా పాలడుగు భాస్కర్, బిఆర్ఎస్ రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బొమ్మెర రామ్మూర్తి నామినేషన్ దాఖలు చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు 4 సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేయగా బొమ్మెర రామ్మూర్తి గతంలో ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. గురువారం రెండవ సెట్ నామినేషన్ పత్రాల దాఖలు చేశారు.

### జలగం వెంగళరావు కు వచ్చిన అవకాశం

# ..మీ బిడ్డగా నాకు రాబోతోంది

..నాలుగో సారీ నన్ను ఆశీర్వదించండి
..ఖమ్మం జిల్లా సమగ్రాభివృద్ధికి పాటుపడతా
..నెల రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతున్నది
..బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని దంచడానికి, దించడానికి ప్రజలు రెడీ
..సిఎల్పి నేత, కాంగ్రెస్ మధిర అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క
..మధిరలో నామినేషన్ దాఖలు
..జన సునామిగా తలపించిన నామినేషన్ ర్యాలీ
..ర్యాలీలో పాల్గొన్న మహారాష్ట్ర మాజీ మంత్రి అవినాష్ వజ్హార్





**మధిర, నవంబర్ 8(మనం న్యూస్):** ఖమ్మం బిడ్డ జలగం వెంగళరావు ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఉన్న సమయంలో ఖమ్మం జిల్లాకు బిపిఎల్, స్పాంజ్ ఐరన్ కంపెనీ, హెవీ వాటర్ ప్లాంట్, ఆనేక పరిశ్రమలు వచ్చాయి. మళ్లీ ఆలాంటి అవకాశం ఖమ్మం జిల్లాకు రాబోతోంది. మధిర బిడ్డగా నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే అలాంటి అభివృద్ధిని జిల్లాకు తీసుకొస్తానని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పేర్కొన్నారు. గురువారం భట్టి విక్రమార్క తహాశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. తొలుత ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి వేలాది మందితో మధిర పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మహారాష్ట్ర మాజీ మంత్రి ఎన్నికల పరిశీలకులు అవినాష్ వజ్హార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రజలను కార్యకర్తలనుద్దేశించి భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఆనాడు ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జలగం వెంగళరావు ఉన్న సమయంలో నాగార్జునసాగర్ నీళ్లు ఖమ్మం జిల్లాకు రావడానికి సాధ్యమైందన్నారు. నేడు చదువుకున్న యువతకు ఉపాధి కల్పించడానికి పరిశ్రమలు, విద్యాసంస్థలు, వ్యవసాయ పరిశ్రమలు తీసుకు రావాలంటే మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించాలని కోరారు. మీ బిడ్డగా విజ్ఞప్తి చేస్తున్న.. అనేక ప్రాజెక్టులు, పరిశ్రమలతో ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకురావాలన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న పది అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని, అందుకోసం కాంగ్రెస్ కార్యకర్తలు కంకణబద్ధులై పని చేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన జలగం వెంగళరావుకు మాత్రమే సీఎల్పీ నేతగా పనిచేసే అవకాశం ఆనాడు దొరికిందని, ఆ తరువాత మధిర ఓటర్ల ఆశీస్సులతో ఆ అదృష్టం తనకు కలిగిందని అన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించినందునే మధిర ప్రజలు ఇప్పుడు ఐదు వేళ్ళతో అన్నం తింటున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. పీజీలు, డిగ్రీలు ఉన్నత చదువులు చదివిన యువకులు కొలువులు రాకపోవడంతో రోజువారీ కూలీలుగా పని చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కారణమని మండిపడ్డారు. ప్రజల సంపద ప్రజలకు చెందకుండా అడ్డుపడిన దోపిడీ దారుడు, పెద్ద దుర్మార్గుడైన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఇంటికి పంపిస్తేనే తెలంగాణకు భవిష్యత్తు ఉంటుందన్నారు. నెల రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తుందన్నారు. రైతులకు రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని, ఉన్నత చదువులు చదివుతున్న విద్యార్థినులకు బ్యాటరీ స్కూటీలు ఉచితంగా పంపిణీ చేస్తామని చెప్పారు. పదేళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంపదను దోపిడీ చేసినందువల్లే తెలంగాణ అభివృద్ధి జరగలేదన్నారు. పరిపాలనలో అపారమైన అనుభవం ఉన్నటువంటి నాయకుడిగా చెబుతున్నాను. ఆర్థిక దోపిడిని అరికడితే ఆరు గ్యారెంటీలను అమలు చేయడం పెద్ద కష్టమేమీ కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో దోపిడీ ఉండదు. అవినీతి రహిత పరిపాలన అందిస్తామని ఎలాంటి నిధులు కొరత లేకుండా ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని వివరించారు.ప్రపంచ ప్రజలు వచ్చి చూడాలని గొప్పలు చెప్పిన కాలేశ్వరం ప్రాజెక్టు పట్టుమని పది రోజులకే కృంగిపోయిందని, జాతీయ సేఫ్టీ డ్యాం అధికారులు ఇప్పుడు ఆ ప్రాజెక్టును పునరుద్ధరించాలని నివేదిక ఇచ్చారని చెప్పారు. నాగార్జునసాగర్, శ్రీశైలం, ఎస్సారెస్పీ లాంటి భారీ నీటిపారుదల ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కడితే ఇప్పటికి చెక్కుచెదరలేదని, కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధి, అవినీతి రహిత పాలనకు ఇవి నిదర్శనమని పేర్కొన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు పట్టుమని పది రోజులకే కృంగిపోవడం వెనుక బిఆర్ఎస్ పాలకుల అవినీతి కారణమని దుయ్యబట్టారు. మాయమాటలు చెప్పి 10 ఏండ్లుగా మోసం చేసిన బిఆర్ఎస్ పాలన ఇక చెల్లదని రాష్ట్రంలో ప్రజల తిరుగుబాటు మొదలైందని, ఇక బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని దంచుదాం- దించుదామని ప్రజలు సిద్ధమయ్యారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు గజ్వేల్ లో ప్రజల నుంచి సెగ తాకడంతో కామారెడ్డికి పారిపోయాడని, ప్రజల సెగ తట్టుకోలేక ఆ పెద్దాయన పారిపోతేనే అతి గతి లేదని మధిరలో ఈయన ఎంత? అంటూ బిఆర్ఎస్ అభ్యర్థి పై పరోక్ష విమర్శలు చేశారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ద్వారా తాను రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాలను కదిలించి రాష్ట్ర సంపద దోపిడీ చేస్తున్న బిఆర్ఎస్ పాలకులపై అలుపెరుగని పోరాటం చేశానని వివరించారు. వందమంది కౌరవులు ఉన్నట్టుగా శాసనసభలో బిఆర్ఎస్ పాలకులు ఒకవైపు ఉంటే.. ఐదుగురు శాసనసభ్యులను వెంటపెట్టుకొని పాండవుల వలె అంతిమ విజయం మాదే అని గొంతు ఎత్తి మాట్లాడటానికి అంత ధైర్యం ఇచ్చింది మధిర ఓటర్లు అని అన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు ఉన్నది ఆపద్ధరమ్మ ప్రభుత్వమేనని, బిఆర్ఎస్ పాలకులకు ఎలాంటి అధికారాలు లేవన్నారు. రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ ఆగడాలకు ఇక భయపడాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు .పోలీసులు, అధికార యంత్రాంగం బిఆర్ఎస్ కు తాబేదారులుగా పనిచేస్తామని అంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. బి ఆర్ ఎస్ కి తాబేదారులుగా పనిచేసే అధికారుల లెక్కలు అధికారంలోకి వచ్చాక లెక్కతీస్తామన్నారు. నెల రోజుల్లో ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మధిర నియోజకవర్గం దశా దిశా నిర్దేశం చేసే విధంగా ఉండేందుకు ప్రజలు నాలుగో సారి నాకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేసే క్రమంలో మధిర బిడ్డగా ఎక్కడ తలదించలేదని. తల ఎత్తుకునే విధంగానే పనిచేశానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పంట కాల్వలను మురికి కా చేసిన వాడికి ఓటు వేస్తారా...

### మురికి కాల్వను నందనవనం గా చేసిన వాడికి ఓటు వేస్తారా..

**బిఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్**





**ఖమ్మం, నవంబర్ 9(మనం బ్యూరో):** ఖమ్మం నగరంలోని త్రీ టౌన్ ప్రాంతంలోని ఒకప్పటి పంట కాల్వ అయిన గోళ్లపాడు ఛానల్ ను మురికి కూపంలా మార్చిన వాడికి ఓటు వేస్తారా... లేక ఆ గోళ్లపాడు ఛానల్ మురుగును శుభ్రం చేసి అభివృద్ధి చేసి నందనవనంగా మార్చిన నాకు ఓటు వేస్తారా అని ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. నగరంలోని త్రీ టౌన్ లోని 28వ డివిజన్ కొప్పెర నర్సింహా రావు, ధాడాల రఘు అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం, హెచ్ఆర్సిసిఐ అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ పాల్గొని ప్రసంగించారు. ఖమ్మం నగరంలో దాదాపు 11 కిలోమీటర్ల మేర మురుగు పారుతున్న గోళ్లపాడు ఛానల్ అభివృద్ధి ఉరికనే జరగలేదని, సైకిల్ పై నిత్యం తిరుగుతూ రూ.100 కోట్ల నిధులు తెచ్చుకుని నిరంతర పర్యవేక్షణ చేయడం వల్లే బాగు పడింది అని అన్నారు. అధికారులను, సిబ్బంది ని వెంట పెట్టుకుని ఐదేళ్లు శ్రమ పడి కష్టం చేస్తే ఖమ్మం నేడు సుందరీకరణ అయిందని, రాత్రికి రాత్రి జరిగింది కాదని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ తీసుకురావడం ద్వారా నేడు దోమలు, పందులు, ఇతర కీటకాల బెడద నుండి విముక్తి పొంది త్రీ టౌన్ ప్రాంత ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఇంత కష్టపడి రేయింబవళ్లు శ్రమించి అభివృద్ధి చేస్తే ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి వచ్చి ఇదంతా నేనే అభివృద్ధి చేశానని చెప్తున్నారు.. ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నించారు. ఇక్కడ నేను మంత్రి గా ఉంటే ఆయన వచ్చి సిగ్గు లేకుండా నేనే అభివృద్ధి చేసానని ఎలా చెప్తున్నడో అర్థం కావడం లేదన్నారు. నీళ్ళు పారే కాల్వను మురికి కాల్వ గా మార్చింది తుమ్మల.. ఇప్పుడు కొత్తగా అభివృద్ధి చేసింది నేను అని అంటున్నాడు.. ఆయన మాట్లాడేది చూస్తుంటే మతి భ్రమించిందని అనిపిస్తోందన్నారు. అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గాల ఎన్నికల సమన్వయకర్త ఆర్‌జెసి కృష్ణ, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, బిఆర్ఎస్ టౌన్ అద్యక్షుడు పగడాల నాగరాజు, మెంతుల శ్రీశైలం, యర్రా అప్పారావు, అమరగాని వెంకన్న, ధనాల కొండయ్య తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్‌ను గెలిపించాలి

### డాక్టర్ల ఆత్మీయ సమ్మేళనంలో తుమ్మల

**ఖమ్మం, నవంబర్ 9(మనం బ్యూరో):** రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్ధతుగా నిలిచి గెలిపించాలని డాక్టర్ల సమ్మేళనంలో కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. నగరంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో గురువారం రాత్రి జరిగిన సమ్మేళనంలో తుమ్మల మాట్లాడుతూ ఖమ్మం లో ఎన్నడూ లేని విధంగా ప్రయివేట్ ఆసుపత్రులపై బెదిరింపులు ఎక్కువయ్యాయని అన్నారు. డాక్టర్ ప్రదీప్ స్థలాన్ని ఓ మాజీ డీసీపీ కబ్జా చేశారని విమర్శించారు. డాక్టర్లు సుమంత్, అసాదారన్ స్థలాన్ని కబ్జా చేశారని ఆరోపించారు. ఈ ఎన్నికలో చారిత్రక తీర్పు ఇవ్వాలని కోరారు. అరాచకం లేని ప్రశాంతమైన ఖమ్మం కోసం కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలన్నారు. ఈ సమ్మేళనంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బూర్జువా పార్టీలకు ముల్లకర్ర సీపీఐ (ఎం)

= రాజకీయ దళారీలకు ప్రజా పోరాటాలకు పోటీ
= బీజేపీని ఓడిరచే శక్తి సీపీఐ(ఎం) ఒక్కటే..
= బీఆర్ఎస్, కాంగ్రెస్లకు చిత్తశుద్ధి లేదు..
= బీజేపీకి భయపడి బీఆర్ఎస్ పొత్తు పెట్టుకోలేదు..
= కాంగ్రెస్ హ్యాండ్ పార్టీ కాదు హ్యాండిచ్చే పార్టీ
సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు




**ఖమ్మం, నవంబర్ 9(మనం న్యూస్):** అవకాశ వాద పార్టీలకు కాకుండా సీపీఐ (ఎం)కు వేసే ప్రతి ఓటు ఆయుధమని, మిగతా పార్టీలకు వేసే ఓటు బేరమని ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. సీపీఐ (ఎం)కు వేసే ఓటు పోరాటానికి, రెండో ఓటు అవకాశవాద పార్టీలను కడిగిపారేసేందుకు అన్నారు. వామపక్షాల అవసరమేంటో రుజువు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బూర్జువా పార్టీలకు సీపీఐ(ఎం) ముల్లకర్ర అన్నారు. అవకాశవాద పార్టీలకు గుణంపాఠం చెప్పాలన్నారు. ఖమ్మం, పాలేరు సీపీఐ(ఎం) అభ్యర్థుల నామినేషన్ సందర్భంగా స్థానిక పెవిలియన్గ్రౌండ్లో గురువారం నిర్వహించిన బహిరంగసభలో రాఘవులు ప్రసంగించారు. నీటి వనరుల కోసం పాదయాత్ర చేసిన ఘనత సీపీఐ(ఎం) అభ్యర్థులకే ఉందన్నారు. సామాజిక న్యాయం కోసం పోరాటం చేసింది కూడా తమ పార్టీ అభ్యర్థులేనన్నారు. డబ్బులు సంపాదించుకొని, ఆ డబ్బులను ఏం చేసుకోవాలో అర్థం కాకుండా ఓట్లు కొనుగోలు చేసే వాళ్లను ఓడిరచాలని పిలుపునిచ్చారు. ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని రక్షించుకోవాలంటే బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలను గెలిపించకూడదన్నారు. వామపక్షాలను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్, బీజేపీని ఓడిరచమనే సీపీఐ(ఎంఎల్) కాంగ్రెస్కు ఓట్లేయమనడం సహేతుకం కాదన్నారు. వామపక్షాలకు కాకుండా బూర్జువా పార్టీలకు ఓట్లేస్తామనడం సరికాదన్నారు. వామపక్షాలు కాకుండా ఇంకా ఎవరు ఆలోచన చేస్తారన్నారు. రాజకీయాలను ఉద్యమ రాజకీయాలుగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. పదవులను అనుభవించడానికి కాదు...వాటి కోసం వెంపర్లాడాల్సిన అవసరం లేదన్నారు. అత్యధిక ఓట్లు సాధించి...సీపీఐ(ఎం)కు ఉన్న బలాన్ని రుజువు చేయాలని కోరారు.

**శాసనసభలో కమ్యూనిస్టులు లేనిలోపం కనిపిస్తోంది..**

తెలంగాణ శాసనసభలో కమ్యూనిస్టులు లేనిలోపం కనిపిస్తుందన్నారు. ఒక్క కమ్యూనిస్టు ఉన్నా ఆ శాసనసభ రూపు రేఖలే మారిపోతాయన్నారు. శాసనసభ ప్రజావేదికగా కాకుండా బూతుల వేదికగా మారిందని తెలిపారు. అస్సలు సమావేశాలే జరపకుండా ప్రజాస్వామ్యాన్నే ఖూని చేసే పద్ధతి కొనసాగుతుందన్నారు. శాసనసభలో కమ్యూనిస్టు ఎమ్మెల్యే ఒక్కరున్నా ప్రజా వేదికగా మారుతుందన్నారు. పరస్పరం నిందించుకునే బూర్జువా పార్టీలకు ముళ్ల కర్రలాగా పనిచేస్తుందన్నారు. మిగతా పార్టీల అభ్యర్థులకు డబ్బుల సంచులు ఉండొచ్చు...అంతుమించి అవకాశవాదం ఉండొచ్చు...ఇవ్వాళ ఏ పార్టీలో ఉన్నారో...రేపు ఏ పార్టీలో ఉంటారో కూడా వారే చెప్పలేని పరిస్థితి ఉందన్నారు. రాజకీయాలతో మ్యూజికల్ చైర్స్ ఆడుకునే వాళ్లను గెలిపించుకోవాలా? నిరంతరం ప్రజలు, ప్రజా ఉద్యమాల కోసం పనిచేసే వాళ్లను గెలిపించుకోవాలా? ఆలోచన చేయాలన్నారు. మార్క్సిస్టు పార్టీని బలహీనం చేసి తమ అక్రమాలను అడ్డూ అదుపులేకుండా కొనసాగించాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆ లక్ష్యానికి మనం అవకాశం ఇద్దమా? ప్రజల తరపున పోరాడే వారిని గెలిపించుకుందామా? అని ప్రశ్నించారు. ప్రజలు చారిత్రక నిర్ణయాన్ని తీసుకుని సీపీఐ(ఎం) అభ్యర్థులను బలపరచాలని కోరారు.

**బీజేపీని ఓడిరచడమే లక్ష్యం..**

దేశంలో బీజేపీని ఓడిరచాలనే లక్ష్యంతో ఒకరికొకరు పడని పార్టీలను కూడా సీపీఐ(ఎం) ఐక్యం చేస్తుందన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తామన్న ప్రతి ఒక్కర్నీ ఆహ్వానించేలా తమ పార్టీ విధానాన్ని రూపొందించుకున్నామన్నారు. కేరళలో కాంగ్రెస్, బెంగాల్లో తృణమూల్తో తగాదాలున్నా బీజేపీని ఓడిరచేందుకు సహకరిస్తున్నామన్నారు. తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు కొంత ప్రయత్నం చేసిందన్నారు. అలాంటి స్థితిలో మునుగోడులో బీఆర్ఎస్కు మద్దతు ఇచ్చామన్నారు. బీఆర్ఎస్ గొప్ప పార్టీ అనో...ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం తెస్తా ఉందనో? ప్రజలకు మేలు చేస్తూ ఉందనో? కాదన్నారు. రాష్ట్రంలో గత తొమ్మిదేళ్లుగా బీఆర్ఎస్కు వ్యతిరేకంగా పోరాటం చేసింది సీపీఐ(ఎం) మాత్రమే అన్నారు. పోడు పోరాటం ఎవరు చేశారు? ఇళ్ల స్థలాల గురించి పోరాటాలు చేస్తుంది సీపీఐ(ఎం) కాదా?, కేసులు పెడుతుంది బీఆర్ఎస్ కాదా? అని ప్రశ్నించారు.

**బీఆర్ఎస్కు బీజేపీని ఓడిరచాలనే చిత్తశుద్ధి లేదు..**

బీఆర్ఎస్కు బీజేపీని ఓడిరచాలనే చిత్తశుద్ధి లేదన్నారు. బీజేపీని ఓడిరచడానికి బీఆర్ఎస్ ఏమైనా పని కొస్తుందేమో..! అనుకున్నామన్నారు. ఇండియా కూటమిలో భాగస్వాములు కాబట్టి సీపీఐ(ఎం)తో ఎలా కలుస్తామని బీఆర్ఎస్ ప్రశ్నించిందన్నారు. కవిత లిక్కర్ స్కాంలో ఇరుక్కుని ఉందని, బీజేపీకి భయపడి కమ్యూనిస్టులతో పొత్తుకు బీఆర్ఎస్ ముందుకు రాలేదన్నారు. రేపు ఎన్నికలయ్యాక కాంగ్రెస్ ఊపు ఉంటే దాని చంకన, లేదంటే బీజేపీ ఊపు ఉంటే దాని చంకన కేసీఆర్ ఎక్కుతాడని రాఘవులు అన్నారు. గతంలో కాంగ్రెస్ మంత్రివర్గంలోనూ టీఆర్ఎస్ లేదా? ఎవరెన్ని చేసినా అఖిల భారతస్థాయిలో బీజేపీ వ్యతిరేక పోరాటానికి కలిసి వస్తారని తప్ప...ఏదో ఒరగబడుస్తారని కాదన్నారు.

**ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్కు ఊడిగం చేయాలా?**

కాంగ్రెస్ వ్యవహారం కూడా మనకు తెలియంది కాదన్నారు. కాంగ్రెస్ అనే ప్రజా వ్యతిరేక చట్టాలు తెచ్చిందన్నారు.



కేరళలో సీపీఐ(ఎం)ను ఓడిరచాలని...తెలంగాణలో కమ్యూనిస్టుల ఉనికి లేకుండా చేయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నా...ఆ పార్టీ కన్నా బీజేపీ ప్రమాదకారి కాబట్టి కాంగ్రెసున్న ఇండియా కూటమిలో ఉన్నామన్నారు. అంబాని, అదానీలు తప్ప ఈ దేశంలో ఎవరూ లేనట్టు బీజేపీ వ్యవహరిస్తోందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని నాశనం చేస్తుందన్నారు. ఖమ్మం జిల్లాలో ఒక్క స్థానం కూడా లేకుండా ఎక్కడికి పోవాలన్నారు. వారికి ఊడిగం చేయడానికి పోవాలా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ తరఫున ఇప్పుడు పోటీ చేస్తున్నవాళ్లు గతంలో ఎక్కడున్నారు...రేపు ఏ పార్టీలో ఉంటారో వాళ్లకైనా తెలుసా? అని ప్రశ్నించారు. వీళ్లు రాజకీయ దళారీలు తప్ప నాయకులు కాదన్నారు. కాంగ్రెస్ హ్యాండ్ పార్టీ కాదు...హ్యాండ్ ఇచ్చే పార్టీ అన్నారు. బీజేపీని ఓడిరచాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్కు ఉందా? అని ప్రశ్నించారు. పదవులు, అధికారం తప్ప బీజేపీని ఓడిరచాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్కు కూడా లేదన్నారు. బీజేపీని ఎదుర్కొనే శక్తి ఒక్క సీపీఐ(ఎం)కు మాత్రమే ఉందన్నారు. ధనవంతులు, కార్మికులు, వ్యవసాయదారులు, కార్పొరేట్లు, ఉత్పత్తిదారులు దోపిడీదారులకు మధ్య పోటీ ఇదని సీపీఐ(ఎం) జాతీయ నాయకులు బి.వెంకట్ అన్నారు.

**సమస్త హక్కుల కోసం పోరాడే వాణిగా ఉంటాం: తమ్మినేని**

ఈ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపిస్తే సమస్త హక్కుల కోసం పోరాడే వాణిగా ఉంటామని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పాలేరు నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్లు పొత్తుల విషయంలో అనుసరించిన మోసపూరిత వైఖరీని ఆయన వెల్లడిరచారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు, ఖమ్మం, వైరా, సత్తుపల్లి అభ్యర్థులు యర్రా శ్రీకాంత్, భూక్యా వీరభద్రం, మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుగ్గవీటి సరళ, బండి రమేష్, వై.విక్రమ్, బొంతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అండగా ఉంటాం

**ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి**



**కూసుమంచి, నవంబర్ 9 ( మనం న్యూస్ ) :** దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఎంఎల్ఏ కందాళ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండలం జీళ్ళచెర్వు గ్రామ పరిధి స్టార్ గార్డెన్స్ నందు పాలేరు నియోజకవర్గ దివ్యాంగుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి హాజరైన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ పాలేరు శాసనసభ్యుడిగా మీకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల కోసం ఎంతో చేసిందని ,భవిష్యత్తులో మరింత చేస్తుందని తెలిపారు. దివ్యాంగులు రాష్ట్ర ప్రభుత్వానికి, నాకు అండగా ఉండాలని కోరారు. ఎన్నికల్లో గెలిపించిన తర్వాత రానున్న రోజుల్లో దివ్యాంగులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తానని తెలిపారు. పేద ప్రజలు సంతోషంగా ఉండాలని దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా పింఛన్లు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణా అని అన్నారు. ఈ సమ్మేళనంలో రాష్ట్ర దివ్యాంగుల చైర్మన్ వాసుదేవ రెడ్డి, పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులంటే తెలియజేయండి

**సాధారణ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ తుషార్ కాంత మహంతి,**



**ఖమ్మం, నవంబర్ 9(మనం బ్యూరో):** అసెంబ్లీ సాధారణ ఎన్నికల దృష్ట్యా ఖమ్మం, పాలేరు నియోజకవర్గాలకు సంబందించిన ఫిర్యాదులు ఏమైనా ఉన్నట్లైతే తనకు తెలియజేయాలని సాధారణ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ తుషార్ కాంత మహంతి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆఫీసర్స్ గెస్ట్ హౌజ్ లో ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల సాధారణ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ మాట్లాడుతూ, సాధారణ ఎన్నికల దృష్ట్యా ఖమ్మం జిల్లాలోని ఖమ్మం, పాలేరు నియోజకవర్గాలలో ఎన్నికలకు సంబంధించిన ఉల్లంఘనలు, ఫిర్యాదులు ఏమైనా ఉన్నట్లైతే, వాటిని స్వయంగా స్వీకరించడానికి మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఖమ్మం లోని ఆఫీసర్స్ గెస్ట్ హౌజ్ లో (ఎన్ఎస్పి గెస్ట్ హౌజ్) అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. అదే విధంగా ఫోన్ నెంబర్ 9346293006 ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని, తనకు వచ్చే ఫిర్యాదులపై స్పందించి చర్యలు తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా ఫిర్యాదు చేయదలచిన వారు స్వయంగా గాని లేదా ఫోన్ ద్వారా గాని ఫిర్యాదులు చేయవచ్చని ఆయన తెలిపారు.

# సత్తుపల్లి గడ్డపై బిజెపి పార్టీని గెలిపించండి

**నంబూరి రామలింగేశ్వరరావు**



**సత్తుపల్లి, నవంబర్ 06(మనం న్యూస్):** రాబోయేది కేంద్రంలో బిజెపి ప్రభుత్వమేనని సత్తుపల్లి గడ్డపై బిజెపి పార్టీని గెలిపించి మరింత అభివృద్ధికి సహకరించాలని బిజెపి అభ్యర్థి నంబూరి రామలింగేశ్వర రావు విజ్ఞప్తి చేశారు. గురువారం నామినేషన్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక సమస్యలపై అనేక పోరాటాలు చేస్తూ నిరంతరం ప్రజల మధ్య ఉంటున్న బిజెపి నాయకుడైన నన్ను సత్తుపల్లి ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తారని నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక క్యాంపు కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి ఎమ్మార్వో ఆఫీస్ లో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు, నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాల బిజెపి నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు,.

# రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి

..కరెంట్ కష్టాలు లేని రాష్ట్రంగా తెలంగాణ ...వైరాలో మదన్‌లాల్‌ను గెలిపించాలి : ఎంపీ నామ



**వైరా, నవంబర్ 9(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతోందని, కరెంటు కష్టాలు లేవని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు అన్నారు. గురువారం వైరాలోని రింగ్ రోడ్డు వద్ద జరిగిన సభలో బిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మాదన్ లాల్, ఎమ్మెల్యే రాములు నాయక్ తో కలిసి ఎంపి నామ నాగేశ్వరరావు మాట్లాడారు. మదన్ లాల్ రాములు నాయక్ ఇద్దరు జొడెడ్లు, వైరా ఇంతకు ముందు ఎలా ఉండేది, ఇప్పుడు ఎలా వుంది. తెలంగాణ ఏర్పడకు ముందు కరెంట్ కష్టాలు చెప్పలేనివి, తెలంగాణ వచ్చిన తర్వాత నిరంతరం విద్యుత్ సరఫరా జరుగుతోందని అన్నారు. మదన్ లాల్ ను గెలిపించుకుంటే అభివృద్ధి కీ ఎలాంటి ఢోకా ఉందన్నారు. ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి అవుతారని, మదన్ లాల్ ను గెలిపిస్తె అభివృద్ధి జరుగుతుందన్నారు. కొంతమంది స్వార్ధపరులు మాట్లాడుతున్న మాటలు వారి వివేకానికి వదిలేస్తున్నానని, జంపు జిలానీల గురించి అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**వైరా లో నామినేషన్ వేసిన బాణోత్ మదన్ లాల్**

వెరా నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ గురువారం వైరా లో నామినేషన్ దాఖలు చేశారు .ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాములు నాయక్ తో కలిసి భారీగా జన సమూహంతో ర్యాలీ తో బయలుదేరిన మదన్ లాల్ కు ప్రజలు స్వాగతం పలికారు. వైరా తాసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి సత్యప్రసాద్ ఐఏఎస్ కు మూడు చెట్ల నామినేషన్ మదన్ లాల్ దాఖలు చేశారు .ఈ నామినేషన్ కార్యక్రమం వైరా లో కోలాహాలంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

**మదన్ లాల్ సమక్షంలో 20 కుటుంబాలు బీఆర్ యస్ లో చేరిక**

వైరా బిఆర్ఎస్ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ సమక్షంలో డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ వారికి కండవు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మదన్ లాల్ మాట్లాడుతూ డాక్టర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నివేళ అండగా ఉంటానని ముఖ్యమంత్రి కేసిఆర్ చేస్తున్న అభివృద్ధిలో మీరందరూ భాగస్వామ్యం కావడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# తుమ్మలగడ్డలో తుమ్మలకు ఘనస్వాగతం

... అరాచక పాలనను తరిమికొట్టాలి
...ముస్లింల ఆత్మీయ సమ్మేళనంలో తుమ్మల

**ఖమ్మం, నవంబర్ 9(మనం బ్యూరో):** ఖమ్మంలోని 40 వ డివిజన్ తుమ్మల గడ్డ లో కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావుకు మైనార్టీలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన రోడ్‌షోలో తుమ్మల మాట్లాడుతూ ఖమ్మం లో అరాచక పాలన తరమి కొట్టాలని ముస్లీం యువకులు కాంగ్రెస్ కు మద్దతుగా నిలిచారన్నారు. దేశం లో మత సామరస్యం విచ్చిన్నం చేసే శక్తులకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేశారన్నారు. ముస్లీం మైనార్టీల మనో భావాలు గౌరవించే పార్టీ కాంగ్రెస్ అన్నారు. ముస్లీం మైనార్టీల రిజర్వేషన్ లు పెరగాలంటే కాంగ్రెస్ అధికారం లోకి రావాలన్నారు. ఖమ్మం లో పేద ముస్లీం కుటుంబాల సంక్షేమం సోనియా గాంధీ ఆరు గ్యారంటీ పథకాలతో అమలతో సాధ్యమన్నారు. ఖమ్మం లో ఎన్నడూ లేని అరాచకం సాగుతుందని, కేంద్రం లో అధికారంలో ఉన్న పార్టీతో అంట కాగుతున్న బీ.అర్.ఎస్ ను ముస్లీం సోదరులు నమ్మొద్ధని పేర్కొన్నారు. ఖమ్మం పట్టణంలో ఉన్న ముస్లీం సోదరుల రాజకీయ భవిష్యత్



తాను చూసుకుంటానని, తెలంగాణ కల సాకారం చేసిన సోనియమ్మ రుణం తీర్చుకునేలా ముస్లీం మైనార్టీలు కాంగ్రెస్ పార్టీ నే గెలిపించాలని కోరారు.

# కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి కాంగ్రెస్

## - ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

**సత్తుపల్లి, అక్టోబర్ 09(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ కార్పొరేట్ శక్తులు చేతుల్లోకి వెళ్లిపోయిందని దానికి నిదర్శనం ఇదే నియోజకవర్గం అభ్యర్థి సంభాని చంద్రశేఖర్ పాటు ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరటం అన్నారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ముందు సత్తుపల్లి లో ప్రముఖ దేవాలయాల్లో చర్చిల్లో మసీదులో సర్వమత ప్రార్థనలు పాల్గొని పట్టణ పరిధిలోని స్థానిక హనుమాన్ నగర్ లో నామినేషన్ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, పక్క లోకల్ అంటూ సోషల్ మీడియాలో విషపచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు, తుమ్మల, పొంగులేటి, ఎక్కడ నుంచి ఎక్కడ పోటీ చేస్తున్నారు సమాధానం చెప్పాలన్నారు, సత్తుపల్లి గత 15 ఏళ్లుగా రాజకీయ జీవితంలో ఉండి ప్రత్యర్ధ పార్టీ నాయకులు కనపడిన నమస్కరించే సంస్కారం మాది, రాజకీయాలు లేకుండా సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందించాం. పదిహేనేళ్లగా సత్తుపల్లిలో మేమేంటో ప్రజలందరికీ తెలుసు. ఖమ్మం పార్లమెంటు సభ్యుడు నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ, నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేసి ఎమ్మెల్యే సండ్ర గెలుపుకు కృషి చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ మొదటి గెలిచేది సత్తుపల్లి అని అన్నారు. రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాట్లాడుతూ నామినేషన్ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గెలుపు ఖాయం అయిందని మెజార్టీ కోసమే మా ప్రయత్నం అని అన్నారు. ముందస్తుగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రాంత ప్రజల ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ను మరోసారి గెలిపించి ఈ ప్రాంత అభివృద్ధికి



సహకరించగలరని ఈ సందర్భంగా ఆయన కోరారు. హనుమాన్ నగర్ నుంచి బీ ఆర్ యస్ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అనుచరులతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో 11: 43 నిమిషాలకు నామినేషన్ పత్రం దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బండి పార్థసారధి రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్, పలు మండలాల ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ర్యాలీగా వెళ్లి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మీ బెదిరింపులకు భయపడేది లేదు..

## మా దమ్మెంటో మేము చూపిస్తాం..

## బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ..



**ఖమ్మం, నవంబర్ 9(మనం న్యూస్):** మీ పక్కన ఉన్న వాళ్లంతా దొంగలు, దోపిడీదారులకు కేరాఫ్ అడ్రస్ గా ఉన్నవాళ్లేనని, పైగా మాపై అవాక్కులు చవాకులు పేలితే మా దమ్మెంటో చూపిస్తామని ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ హెచ్చరించారు. ఖమ్మం నగరం 8వ డివిజన్ గొల్లగూడెం నందు జరిగిన ఆత్మీయ సమ్మేళనం, 40వ డివిజన్ శుక్రవారిపేట నందు కార్పొరేటర్ దాదే అమృతమ్మ సతీష్ అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ పాల్గొని ప్రసంగించారు. మీ బెదిరింపులు మీ పక్కన వాళ్ళ పై చూపించు.. నీ పక్కన ఉన్న దొంగలు, దోపిడీ దారులకు చెప్పు అని ధ్వజమెత్తారు. బ్యాంక్ డబ్బులన్నీ పందికొక్కులు లాగా బొక్కిన వాళ్లు నీ పక్కన చేరారు.. అదే ఇప్పుడు ఉన్న మా బాబాయి కురాకుల నాగభూషణంను బ్యాంక్ కు చైర్మన్ గా చేసాము.. నష్టాల్లో ఉన్న బ్యాంక్ ను లాభాల్లోకి తీసుకొచ్చారు.. అది మా నిబద్దత.. మా పని తనం అని అన్నారు. ఇక్కడ ఉన్నోళ్లంతా ఖమ్మం బిడ్డలం.. ఇక్కడే పుట్టినం.. ఇక్కడే పెరిగినం.. ఇక్కడే చస్తాం.. మా కట్టె కాలేది ఇక్కడే.. నువ్వు ఎక్కడి నుండి వచ్చావు.. ఎక్కడ పోటీ చేశావు. ఎక్కడ ఎక్కడ తిరిగావు, ఎక్కడికీ పోతావు.. అంటూ ఘాటుగా విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో మిమ్మల్ని ప్రజలు చిత్తు చిత్తు గా ఓడించడం ఖాయమని, ప్రజలు బిఆర్ఎస్ తోనే ఉన్నారని స్పష్టం చేశారు.నియోజకవర్గాల సమన్వయకర్త ఆర్‌జెసి కృష్ణ, కార్పొరేటర్లు కూరాకుల వలరాజు, కర్నాటి కృష్ణా, దాదే అమృతమ్మ సతీష్, మక్బూల్, మెహబూబ్ అలీ, భీరెడ్డి నాగచంద్రా రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, జానిమియా, గాదే అనిల్ కుమార్, అమరగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఒక జడ్పీ చైర్మన్ గా ఎంతో అభివృద్ధి చేశా

## శాసనసభ్యునిగా ఒక అవకాశం ఇవ్వండి

## మధిర ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించండి

## మీడియా సమావేశంలో మధిర బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు



**మధిర, నవంబర్9(మనం న్యూస్):** సామాన్య కుటుంబం నుండి వచ్చిన తాను ఈ ప్రాంత ప్రజల కష్టసుఖాలు సమస్యలు తెలిసిన వానిగా మరోసారి మీ ముందుకు వచ్చానని, తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే మీలోనే ఉంటూ మీకోసం పనిచేస్తానని, ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధిలో భాగస్వామినౌతానని మధిర బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో లింగాల కమల్ రాజ్ మాట్లాడారు. మధిర నియోజకవర్గంలో ఈ సారి జరగబోయే ఎన్నికల్లో ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తిగా తన పట్ల ప్రజలు మద్దతుగా నిలవనున్నారని అన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి మధిరకు చేసింది శూన్యమని, కనీసం ప్రజలకు అందుబాటులో కూడా లేరని అన్నారు. భట్టి విక్రమార్క మాయమాటలు మధిర నియోజకవర్గ ప్రజలు నమ్మరని ఆయన తెలిపారు. మధిర నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందో లేదో భట్టి విక్రమార్క చెప్పాలన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రతిపక్షాలకు అవకాశాలు ఇవ్వకుండా అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. వాటిని బట్టి విక్రమార్కు తానే పోరాడి సాధించినట్లు చెప్పుకోవటం అవివేకం అన్నారు. నాలుగేళ్లుగా ప్రజల కోసం ఈ ప్రాంత అభివృద్ధి కోసం జిల్లా పరిషత్ చైర్మన్ గా పని చేశానని, తన పనిని విశ్వసనీయతను గుర్తించి మధిర శాసనసభ్యునిగా పోటీ చేసేందుకు తనకు మరో అవకాశాన్ని కల్పించారని లింగాల పేర్కొన్నారు. సామాన్యుడైన తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని ప్రజలు ఎంతో ఆకాంక్షతో ఉన్నారన్నారు. మూడుసార్లు అవకాశం ఇచ్చిన వ్యక్తి ఎన్నికల అప్పుడు తప్ప మిగిలిన కాలంలో కనిపించలేదని, నాలుగేళ్లుగా మీ మధ్యనే ఉంటూ మీకోసం పనిచేస్తున్న తనకు ఒకసారి అవకాశం కల్పించాలని, ఈ విషయమై ప్రజలు ఆలోచన చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరావు మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్య నుండే లింగాల కమల్ రాజుని గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో డి సీసీబీ ఉపాధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వరావు ,ఆత్మ కమిటీ చైర్మన్ గుర్రం రామారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వర రావు, మండల, పట్టణ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు కనుమూరి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేదిక్ వైద్య శిబిరం..

ఆయుర్వేదిక్ వైద్యాధికారి కుమారస్వామి..



**కరకగూడెం నవంబర్ 9 (మనం న్యూస్):** ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్యాధికారి.కుమారస్వామి, అధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం చిరుమల్ల వట్టం వారి గుంపు, గ్రామపంచాయతీలోనీ చిరుమల్ల, వట్టం వారి గుంపు, గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సుమారు 80 రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేయడం జరిగింది అని ఆయన తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని ప్రజలకు సూచించారు. పురాతన కాలం నుండి వస్తున్న వైద్యం ఆయుర్వేదిక్ వైద్యం అని ప్రతి ఒక్కరూ ఆయుర్వేదిక్ వైద్యం చేయించుకోవాలని ప్రభుత్వం అన్ని రకాల జబ్బులకు మందులు అందిస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ శ్రీనివాసరావు, ఏఎన్ఎం రమాదేవి, వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నన్ను దీవించు తల్లీ : రేగా

పినపాక నియోజకవర్గం ప్రజలే నా బలం ..

బిఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు.







**కరకగూడెం నవంబర్ 9 (మనం న్యూస్):** టిఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గం అభ్యర్థిగా రేగ కాంతారావు గురువారం కుర్నవల్లి స్వగ్రామం లో తల్లి రేగా నరసమ్మ ఆశీర్వాదం రేగా దంపతులు తీసుకొని గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ ,బొడ్రాయి, పూజలు నిర్వహించి. బట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి నామినేషన్ పత్రాల మీద పెద్దమ్మ గుడి సన్నిధిలో వ్యక్తిగత సహాయకులు చందా హరికృష్ణ తెచ్చిన నామినేషన్ పత్రాలపై సంతకాలు పెట్టి కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు యువజన నాయకులతో కలిసి నామినేషన్ కు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పినపాక ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి నామినేషన్ వేసేందుకు తల్లుల ఆశీర్వాదం తీసుకొని బయలుదేరుతున్నానని నాకు బలం పినపాక ప్రజలని ఆయన అన్నారు. నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ అభివృద్ధి పథంలో అగ్రస్థానంలో నిలుపుతున్నానని ఆయన అన్నారు. మూడోసారి ఆదివాసి బిడ్డను గెలిపించుకుంటే పినపాక నియోజకవర్గం లో సాగునీరు తాగునీరు శాశ్వత పరిష్కారం చూపిస్తానని ఆయన తెలిపారు. సారు కారు మూడోసారి అధికారం బిఆర్ఎస్ ఇదే అని ఆయన తెలిపారు. గ్రామాలలో ఉన్న అనేక సమస్యలను పరిష్కారం చూపానని మరల అధికారంలో రాగానే మిగిలిన పనులను పూర్తి చేస్తామని అని అన్నారు. పులుసు బొంత పొట్టి వాగు ప్రాజెక్టులు త్వరగా తిన పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించడమే తన దేయమని ఆయన అన్నారు. మోసపూరిత మాయమాటలకు ప్రజలు మోసపోవద్దని ప్రజలకు మంచి చేసే ఏకైక పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ అని ఆయన అన్నారు. దగా కోరు కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ వారంటీ లేని పార్టీల హామీలను నమ్మవద్దని ఆయన తెలిపారు. అనంతరం మణుగూరు తాసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను కుటుంబ సభ్యులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో రేగా సతీమణి సుధారాణి, ఎంపీపీ రేగా కాళిక, మండల అధ్యక్షుడు రావుల సోమయ్య, రైతు సమితి అధ్యక్షుడు అక్కిరెడ్డి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు సోషల్ మీడియా సభ్యులు సర్పంచులు ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలు ఉన్నంతకాలం ఎ్రరజెండా ఎగురుతూనే ఉంటుంది

– సిపిఎం మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న



**పినపాక, నవంబర్ 09(మనం న్యూస్ ):** పేద ప్రజల గుండెల్లో ఎ్రరజెండా స్థానం సుస్థిరమైనదని , పేద ప్రజల కోసం ఎ్రరజెండా పోరాటం చేస్తూనే ఉంటుందని సిపిఎం మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న అన్నారు. ఆయన పినపాక మండల కేంద్రంలో గురువారం మాట్లాడుతూ సిపిఎం పార్టీ పేద ప్రజల పక్షాన గొంతు వినిపిస్తూనే ఉంటుందని తెలియజేశారు. కమ్యూనిస్టులు లేని అసెంబ్లీ స్మశాన వాటికతో సమానమన్నారు. సిపిఎం పార్టీ పోటీల్లో ఉన్న స్థానంలో కచ్చితంగా తామెంటో నిరూపిస్తామన్నారు. ధన అహంకార పార్టీలు పేద ప్రజల గొంతులు నొక్కడానికి ధనం ఆశ చూపి ఓట్లు దండుకుంటున్నారన్నారు. ఆపద వస్తే మాత్రం గుర్తుకు వచ్చేది ముందుగా సిపిఎం పార్టీనే అన్నారు. భూ పోరాటాల విషయంలో సిపిఎం పార్టీ పాత్ర మరువలేమన్నారు. పోడు భూముల సమస్యలపై పోరాడింది కొట్లాడింది సిపిఎం పార్టీనే అని గుర్తు చేశారు. ఒకరిద్దరు పార్టీని వీడినంత మాత్రాన వచ్చే నష్టమేమీ లేదన్నారు. స్వలాభం కోసం పార్టీ మారేవారికి ప్రజాక్షేత్రంలో ఎటువంటి అనుభవాలు ఎదురయ్యాయో తెలుసని గుర్తు చేశారు. నియోజకవర్గంలో సిపిఎం చేసిన పోరాటాలు ఏమిటో ప్రజలు ఎల్లకాలం గుర్తుంచుకుంటారన్నారు. ప్రస్తుతం అన్ని వర్గాల ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, కీలక అంశాలను పరిష్కరించకుండా పాలకులు దాటవేస్తున్నారన్నారు. సీపీఎం నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ ప్రజలకు అండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నదని,సీపీఎం అభ్యర్థులను గెలిపించి శాసనసభకు పంపించడం అవసరం అన్నారు. గత ఐదేండ్లుగా ఎ్రరజెండాలు లేని శాసనసభను తెలంగాణ ప్రజలు గమనించారని, ప్రజాసమస్యల గురించి ఎ్రర జెండా మాత్రమే శాసనసభలో నినదిస్తాయని రుజువైందని, వామపక్షాలు లేని లోటు శాసనసభలో స్పష్టంగా కన్పించిందన్నారు. ఈ ఎన్నికల సందర్భంగా సీపీఎం అభ్యర్థులను గెలిపించడం ద్వారా తెలంగాణ తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేందుకు అవకాశం కల్పించాలన్నారు.

## అభివృద్ధి కోసమే బిఆర్ఎస్‌లో చేరాం

- మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి
- సిపిఐ నుండి బిఆర్ఎస్ లో చేరిన కౌన్సిలర్లు
- వనమా గెలుపు కోసం కృషి చేస్తాం



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 9 (మనంప్రతినిధి) :** ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ, కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సూచనలతో సిపిఐ పార్టీకి చెందిన ఐదుగురు కౌన్సిలర్లు కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరినందుకు శుభాకాంక్షలు తెలిపారు. కెసిఆర్ సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులైన 5గురు సీపీఐ కౌన్సిలర్లు బీఆర్ఎస్ పార్టీలో చేరటం జరిగిందని దీంతో కొత్తగూడెం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ కౌన్సిలర్ల సంఖ్య 30కి పెరిగిందని మిగిలిన 6గురిని బీఆర్ఎస్ లో చేర్చుకుని క్లీన్ స్వీప్ చేస్తామన్నారు. 30 వార్డుల్లో గడపగడపకు ప్రచారం చేసి వనమా వెంకటేశ్వరరావును 40 వేల పైచిలుకు మెజార్టీతో గెలిపించుకునే విధంగా కృషి చేస్తామని అన్నారు. జనరల్ స్థానంలో బీసీ నాయకుడికి టికెట్ ఇచ్చిన కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ ఇన్చార్జిగా వద్దిరాజు రవిచంద్ర బాగా పనిచేస్తున్నారని, కొత్తగూడెం మున్సిపాలిటీ నుండి 30 వేల మంది పైగా కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు హాజరయ్యారు. కొత్తగూడెంలో ప్రతిపక్ష పార్టీలను పారద్రోలి గులాబీ జెండాను ఎగరేస్తామన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీలోకి చేరిన సిపిఐ ఫ్లోర్ లీడర్ ఎ్రరమల్లెల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీలో చేరాము. కేసిఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో, కొత్తగూడెం లో వనమా వెంకటేశ్వరరావు సంక్షేమ పథకాలు బాగున్నాయని, కొత్తగూడెం మున్సిపాలిటీలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు రాజకీయాలకు తావులేకుండా అందర్నీ కలుపుకొని వెళుతున్నారు. మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే న్యాయం జరుగుతుందాన్నరు. బీసీ నాయకుడుగా అందరి వాడుగా వనమా నియోజకవర్గానికి తండ్రిలా వ్యవహరిస్తున్నారు. కౌన్సిలర్లు అందరం కలిసికట్టుగా, ప్రణాళిక బద్ధంగా వనమా వెంకటేశ్వరరావు విజయం కోసం కృషి చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి , ఎం ఏ.రజాక్, పరమేష్ యాదవ్, మాచర్ల రాజకుమారి, సమైక్య, బోయిన విజయ్, సత్యనారాయణాచారి, బండారి రుక్మేందర్, కోలాపురి ధర్మరాజు,పల్లపు. లక్ష్మణ్, ప్రసాద్, నర్సింహ్మా, మాచర్ల. శ్రీను, సుందర్రాజ్, ఎండి.యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు





**భద్రాచలం నవంబర్ 9 (మనం న్యూస్ ):** భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పొదెం వీరయ్య, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

## వనమాను కలిసిన సిపిఐ కౌన్సిలర్లు

వనమా గెలుపుకు అంకితభావంతో పని చేస్తామని హామీ



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 9 (మనం ప్రతినిధి) :** రాష్ట్ర మంత్రి కేటీఆర్ సమక్షంలో బి ఆర్ ఎస్ లో చేరిన సిపిఐ కౌన్సిలర్లు, నాయకులు గురువారం కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు,నాయకులు మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలతో పాటు నియోజకవర్గంలో వనమా వెంకటేశ్వరరావు అభివృద్ధిని చూసి బి ఆర్ ఎస్ లో చేరామని అన్నారు. నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ జెండాను ఎగరవేయడంతో పాటు వనమా వెంకటేశ్వరరావు గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. అంకితభావంతో వనమా గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. వనమాను కలిసిన వారిలో కౌన్సిలర్లు వై.శ్రీనివాసరెడ్డి,పి. సత్యనారాయణ,బోయిన విజయ్ కుమార్, మాచర్ల శ్రీనివాస్, పిడుగు శ్రీనివాసులు ఉన్నారు.

# రాక్షస పాలన అంతం కోసం జనసేన కు ఓటేయండి

- కొత్తగూడెం జనసేన ఎంఎల్ఏ అభ్యర్థి లక్కినేని సురేందర్ రావు
- కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీల పొత్తుపై విమర్శ
- 12, 13 తేదీలలో బిజెపి జనసేన ఉమ్మడి మానిఫెస్టో
- 25 లోగా ప్రధాని మోడీ, నడ్డాతోపాటు పవన్ కళ్యాణ్ రోడ్ షో
- నేడు కొత్తగూడెంలో భారీ ర్యాలీతో నామినేషన్



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 9 (మనంప్రతినిధి):** కొత్తగూడెం నియోజకవర్గంలో రాక్షస పాలన అంతమొందించాలంటే జనసేనకు ఓటు వేయాలని బిజెపి బలపరుస్తున్న జనసేన అభ్యర్థి లక్కినేని సురేందర్ రావు మీడియా సమావేశంలో వెల్లడించారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో లక్కినేని సురేందర్ రావు మాట్లాడుతూ, కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రస్తుతం పోటీపడుతున్న ఇద్దరు ఎమ్మెల్యే అభ్యర్థుల పాలనను కొత్తగూడెం ప్రజలు చూశారని, కొత్తగూడెం నియోజకవర్గంలోని మారుమూల గిరిజన ప్రాంతాలు కూడా పట్టణాల తరహాలో అభివృద్ధి చెందాలంటే జనసేనకు ఓటు వేయాలని లక్కినేని కోరారు. కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీల పొత్తులపై స్పందిస్తూ కమ్యూనిస్టులు నిన్నగాక మొన్న మునుగోడులో బిఆర్ఎస్ తో చేతులు కలిపారని, నేడు తూచ్ అంటూ కాంగ్రెస్తో చేతులు కలిపారని ఈ పొత్తులను ప్రజలు ఎలా అర్థం చేసుకుంటారని లక్కినేని వ్యాఖ్యానించారు. ఈ పొత్తులు కేవలం అవసరాల కోసం పెట్టుకున్నట్లు ప్రజలు అర్థం చేసుకుంటున్నారని లక్కినేని వ్యాఖ్యానించారు. తాను ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన వాడిని, తమ కుటుంబం రాజకీయ నేపథ్యం నుండే వచ్చిందని ఇక్కడ సమస్యల పట్ల తనకు పూర్తి అవగాహన ఉందని ఈ సమస్యల పరిష్కారం కోసం జనసేనకు ఓటేయాలని అభ్యర్థించారు. బిజెపి, జనసేన పార్టీలు రాజకీయంగా ఒక అవగాహనకు వచ్చి ఒప్పందాలలో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గం జనసేనకు కేటాయించారని, ఈనెల 12 13 తేదీలలో బిజెపి జనసేన ఉమ్మడి మేనిఫెస్టో విడుదల అవుతుందని ఆయన తెలిపారు. ఈనెల 25వ తేదీలోగా భారత ప్రధాని మోడీ, బిజెపి అగ్ర నాయకులు నడ్డాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో పర్యటిస్తారని, పవన్ కళ్యాణ్ సైతం కొత్తగూడెం నియోజకవర్గం నుండి రోడ్ షో ప్రారంభిస్తారని లక్కినేని సురేందర్ రావు తెలిపారు. పవన్ కళ్యాణ్ రోడ్ షో కొత్తగూడెం నియోజకవర్గం ప్రారంభ ప్రాంతమైన నాయకులగూడెం నుండి పెద్దమ్మ గుడి నాగారం వరకు, అనంతరం రామవరం ప్రాంతం నుండి చంద్రుగొండ మండలం మీదుగా అశ్వారావుపేట నియోజకవర్గానికీ ఉంటుందని లక్కినేని సురేందర్ రావు తెలిపారు.

# ప్రతిపక్ష అభ్యర్థులపై ఐటి దాడులు హేయం

- ఎన్ని కుయుక్తులు పన్నినా పదికి పది గెలుసుకుంటాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా
- పొంగులేటి, తుమ్మల ఇండ్లపై దాడులకు నిరసనగా సిపిఐ ఆధ్వర్యంలో నిరసన



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 9 (మనంప్రతినిధి) :** ప్రతిపక్ష అభ్యర్థులపై దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పడి హేయమైన చర్య అని, బిజెపితో అంతర్గత ఒప్పందం చేసుకున్న బిఆర్ఎస్ పోద్బలంతోనే దాడులు జరుగుతున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు తుమ్మల నాగేశ్వరావు ఇండ్లపై ఐటి దాడులను నిరసిస్తూ గురువారం సిపిఐ జిల్లా కార్యాలయం ఆవరణలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్కు ఓటమి బయం పట్టుకుందని, ఈ ఓటమి భయంతోనే బీజేపిని ఆశ్రయించి దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. నామినేషన్ చివరి దశకు చేరుకున్న పరిస్థితిలో ఐదేండ్లు గుర్తు రాని ఆరోపణలు ఎన్నికల సమయంలో గుర్తుకు వచ్చాయా అని ప్రశ్నించారు. ఎన్ని కుయుక్తులు పన్నినా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలు గెలుసుకుంటామని స్పష్టం చేశారు. తక్షమే దాడులు నిలిపివేసి ప్రజాస్వామ్య పద్ధతిలో పోటీ పడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బందెల నర్సయ్య, వాసిరెడ్డి మురళి, భూక్య దస్రు, బాగం మహేశ్వరావు, పల్నాటి ప్రశాంత్, నూనావత్ గోవిందు, కాంగ్రెస్ నాయకులు బాలప్రసాద్ పాసి, శివ, కోరి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ఇండ్లపై ఐటి దాడులను తీవ్రంగా ఖండించిన మండల కాంగ్రెస్ నాయకులు



**బూర్గంపహాడ్, నవంబర్ 9 (మనం న్యూస్ ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజేపీ ల కుట్రలో భాగమే నిన్న తుమ్మల నాగేశ్వరరావు. ఈరోజు పొంగిలేటి శ్రీనివాసరెడ్డి .. ఐటీ దాడులు అని. విమర్శించారు కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యాలయాలు, ఇండ్లపై జరిగిన ఐ టి దాడులను .. ఖండించిన కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ నాయకులకు ఓడిపోతామని వెన్నులో వణుకు పుడుతుందని దీనిలో భాగంగానే ఐటీ సోదాలు జరిపించి వారి వంకర బుద్ధి చూపిస్తున్నారని ప్రజలు చూస్తూ ఊరుకోరు ఈ రెండు పార్టీలకు తగిన రీతిలో త్వరలోనే బుద్ధి చెప్తారని ... తెలంగాణలో బిజెపి పార్టీ నాయకులు పై కానీ బిఆర్ఎస్ పార్టీ నాయకులపై గాని ఎక్కడైనా ఐటీ సోదాలు నిర్వహించాలేదు, అంటే వారికి కాంగ్రెస్ వారిపై ఓడిపోతామని భయం పట్టుకుందని దీనిలో భాగమే ఐటి దాడులు.. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.దీనిని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ముమ్మరంగా ప్రచారం..

బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక..

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్..



**కరకగూడెం, నవంబర్ 9 (మనం న్యూస్):** కరకగూడెం మండలం, ముత్తారం గ్రామానికి చెందిన 30 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.అభివృద్ధి పేరుతో పార్టీ మారిన స్థానిక ఎమ్మెల్యే తను అభివృద్ధి చెందారే తప్ప పినపాక నియోజకవర్గ ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ తెలంగాణ ప్రజల కోసం ఆరు గ్యారెంటీలను ప్రకటించారని అన్నారు.. రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లలో ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు క్లుప్తంగా వివరించారు. దేశంలో, రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని పినపాక నియోజకవర్గ గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రకటించినటువంటి పథకాలను కచ్చితంగా అమలు చేసి చూపిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు అత్తే సారయ్య, మల్లూరి సందీప్, మోకాళ్ళ పాపారావు, అత్తే వెంకటేశ్వర్లు, అరెం నరసింహారావు, పూజారి వెంకన్న, అత్తె ముకుందరావు,షేక్ రఫీ,బిలపటి సంపత్ కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు**

| | |
|---|---|
| 1. | మహాలక్ష్మి |
| 2. | రైతు భరోసా |
| 3. | గృహజ్యోతి |
| 4. | ఇందిరమ్మ ఇండ్లు |
| 5. | యువ వికాసం |
| 6. | చేయూత |

# స్ట్రాంగ్ రూమ్ రిశీలించిన జిల్లా కలెక్టర్



**భద్రాచలం, నవంబర్ 9 ( మనం న్యూస్) :** నామినేషన్ల స్వీకరణకు ఒక్క రోజు గడువు మాత్రమే ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక అల తెలిపారు. గురువారం భద్రాచలం రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని, డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగు రూము, అంతరాష్ట్ర చెకో పోస్టును ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణకు 10వ తేదీ చివరి రోజు కావడంతో రద్దీ ఉండే అవకాశం ఉందని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అధికసంఖ్యలో నామినేషన్లు దాఖలు చేయడానికి వస్తే క్రమపద్ధతిలో స్వీకరించేందుకు ముందస్తుగా అభ్యర్థులకు టోకెన్లు జారీ చేయాలని ఆర్డీఓకు సూచించారు. ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్లు నమోదు రిజిష్టరును పరిశీలించారు. స్ట్రాంగు రూముకు వేసిన తాళంను, సీలును పరిశీలించారు. ఈ స్ట్రాంగు రూము పరిశీలించిన ఆమె డిస్ట్రిబ్యూషన్లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

## పోలింగ్ శాతాన్ని పెంచేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు

- డిపిఆర్ఓ శీలం శ్రీనివాసరావు



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 9 (మనంప్రతినిధి):** పోలింగ్ శాతాన్ని పెంచేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డిపిఆర్ఓ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం కేటీపీఎస్ కర్మాగారంలో ఓటు హక్కు వినియోగం పై ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జిల్లాలో 166 పోలింగ్ కేంద్రాలల్లో గత ఎన్నికల్లో తక్కువ పోలింగ్ నమోదయిందని, ఆయా కేంద్రాల్లో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు జిల్లా ఎన్నికల అధికారి పర్యవేక్షణలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఓటుహక్కు వినియోగంపై మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీ ప్రధాన కూడళ్ళలో సెల్ఫీ పాయింట్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిస్పాక్షపాతంగా, నిజాయితీగా ఓటుహక్కు వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

# టీఆర్ఎస్ ద్వంద వైఖరి వల్ల రాజీనామా చేశా : డీ.వీ








### కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తుమ్మల నాగేశ్వరరావు, కోరం కనకయ్య

### అంతూచుస్తానంటూ హరి సింగ్ బెదిరింపులు సరికావు ...ఎంపీపీ నాగరత్నమ్మ



**ఇల్లందు, నవంబర్ 09 మనం న్యూస్) :** ఇల్లందు పట్టణ పరిధిలోని ఇందిరానగర్ ఏరియాలో దమ్మలపాటి వెంకటేశ్వరరావు నివాస గృహంలో గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక భేటీ కార్యక్రమంలోమాజీ మంత్రి వర్యుల.తుమ్మల నాగేశ్వరరావు కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం చైర్మెన్మ్ దమ్మలపాటి వెంకటేశ్వర్లు నివాసంలో ప్రత్యేక భేటీ నిర్వహించిన అనంతరం,% మున్సిపల్ ఛైర్మెన్.ధమ్మాలపాటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు వార రవి, అంకేపాక నవీన్,మొగిలి లక్ష్మీ, కోఆప్షన్ సభ్యులు నాగమణి,సుభాష్ నగర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ఆళ్ళ నాగేశ్వరరావు, గుమ్మడి అపర్ణ, భూక్యా కమల, వజ్జ శ్రీను, లకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. అనంతరం తుమ్మల నాగేశ్వరరావు ప్రసంగిస్తూ ..ఈఏపార్టీకైనా నాయకులు కార్యకర్తలే బలం అని,కార్యకర్తలను విస్మరించిన పార్టీలు గానీ,ఎమ్మెల్యే లు గానీ చిరస్థాయిగా రాజకీయాల్లో నిలదొక్కుకున్న దాఖలాలు లేవని,చిన్న చిన్న మనస్పర్ధలు తలెత్తినప్పుడు కూర్చుని సరిచేసుకోవాలే తప్ప, అంతుచుస్తామంటూ బెదిరింపు ధోరణితో వ్యవహరిస్తే ఎక్కువ కాలం ప్రజాసేవలో నిలువలెరని, ఓటమి భయంతోనే రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్, రాష్ట్రవ్యాప్తంగా అక్రమకేసులు ,దౌర్జన్యాలు చేస్తున్నారని, ప్రతీఒక్క బీఆర్ఎస్ పార్టీ బాధితులకు అండగా ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇస్తూ,డిసెంబర్ మూడవ తేదీన జరగబోయే ఎన్నికల్లో ఇల్లందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీమున్సిపల్, చైర్మన్ .అనసూర్య, పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డా డానియెలు,పులి సైదులు, ప్రధాన కార్యదర్శులు మహ్మద్ జాఫర్, అరెం కిరణ్,జిల్లా నాయకులు జానీ భాయ్, మున్సిపల్ కౌన్సిలర్ పత్తి స్వప్న, సర్పంచులు పాయం స్వాతి, పాయం లలిత, కల్తీ పద్మ, తాటి చుక్కమ్మ, తిరుపతి, ఎంపీటీసీలు మండల రాము,పూనెం సురేందర్, పాయం కృష్ణప్రసాద్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ శాఖల అధ్యక్షులతో పాటుగా, పట్టణ, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నేతలు

### పార్టీలో ఒంటెద్దు పోకడే కారణం



**చర్ల, నవంబర్ 9 (మనం న్యూస్ )** చర్ల మండలంలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు చర్ల మండలం డి సి ఎం ఎస్ డైరెక్టర్, చర్ల పిఎసిఎస్ చైర్మన్ పరుచూరి రవికుమార్, పార్టీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి, కాపు సంఘం నాయకులు బండి వేణు, చర్ల టౌన్ మాజీ అధ్యక్షులు కొండపల్లి వెంకటేశ్వరరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తోటమల్ల వరప్రసాద్, పందిళ్ళపల్లి రాధాకృష్ణ, బీసీ సెల్ నాయకులు రంగు నరసింహమూర్తి, గాదె సుధాకర్, తదితరులు బిఆర్ఎస్ పార్టీ ని వీడి కాంగ్రెస్ పార్టీ లో భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ సమక్షంలో పార్టీలో చేరారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పార్టీలో కొంతమంది ఒంటెద్దు పోకడ వెళ్తున్నారని కష్టపడి పనిచేసే వారికి ఎలాంటి గుర్తింపు లేదని. సభలు, సమావేశాలు,ప్రచారాలకు తమకు నచ్చిన వారిని తీసుకొని వెళుతూ మిగతా నాయకులను విస్మరిస్తున్నారని అన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి పార్టీకి సేవలు అందిస్తున్న వారిని కాదని నిన్న కాక మొన్న వచ్చిన వారికి పెత్తనం ఇవ్వటం మొదలుపెట్టారని.పెనుకు పెత్తనం ఇస్తే తలంతా గొరిగినట్లుగా ఉంది నాయకుల తీరు అని అన్నారు. సీనియర్ నాయకులు తడికల లాలయ్య పార్టీకి రాజీనామా చేస్తే ఏ ఒక్క నాయకుడైన వెళ్లి ఎందుకు రాజీనామా చేశారో తెలుసుకున్న దాఖలాలు లేవని మొదటి నుంచి తమ నాయకులుగా భావించిన తుమ్మల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ లు పార్టీని వీడిన తాము పార్టీ మారకుండా సేవలు అందిస్తున్న మండల కమిటీలో తగిన గుర్తింపు,గౌరవం లేదని మండల కమిటీలో కొంతమంది నాయకులు కావాలనే తమను దూరంగా పెడుతున్నారని అందుకే తాము పార్టీని విడామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ ఎల్ డి ఎం కోఆర్డినేటర్ టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, మహిళ మండలం కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మజ, జడ్పిటిసి సభ్యురాలు ఇర్ప శాంత, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాల్మన్ రాజ్, సోడే చలపతి, విజయ్ నాయుడు, ఎలకం నరేంద్ర, సుందరి సురేష్, బండారు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## జిల్లాకు చేరుకున్న ఎన్నికల పరిశీలకులు



### సీనియర్ ఐ ఏ ఎస్ అధికారి కమల్ కిశోర్

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 9 (మనంప్రతినిధి):** కొత్తగూడెం నియోజక వర్గానికి ఎన్నికల పరిశీలకులుగా నియమితులైన సీనియర్ ఐ ఏ ఎస్ అధికారి కమల్ కిశోర్ గురువారం రాత్రి జిల్లాకు చేరుకున్నారు. సింగరేణి విశ్రాంతి భవనానికి చేరుకున్న ఆయనకు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల మొక్కను అందించి స్వాగతం పలికారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి డా ప్రియాంకను అడిగి తెలుసుకున్నారు. కొత్తగూడెం రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ శిరీష, డిఎస్పీ రెహమాన్, లైజన్ అధికారి జినుగు మరియన్న, తహసీల్దార్లు పుల్లయ్య, కృష్ణ ప్రసాద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాకు చేరుకున్న లా అండ్ ఆర్డర్ పర్యవేక్షణాధికారి

### స్వపన్ సర్కార్ (డిఐజి క్యాడర్)

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 9 (మనంప్రతినిధి):** శాంతి భద్రతలు పర్యవేక్షణ కు జిల్లాకు విచ్చేసిన సీనియర్ ఐపీఎస్ డిఐజి క్యాడర్ అధికారి స్వపన్ సర్కార్ కు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల ఇల్లందు విశ్రాంతి భవనంలో మొక్కను అందించి స్వాగతం పలికారు.





## నామినేషన్ దాఖలు చేసిన. బిఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు

**కరకగూడెం నవంబర్ 9 (మనం న్యూస్):** తల్లి రేగా నరసమ్మ ఆశీర్వాదం తీసుకొని రేగా దంపతులు గ్రామదేవతల కు పూజ చేసి, పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మణుగూరు మండలం తాసిల్దార్ కార్యాలయంలోని పినపాక నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రేగా కాంతారావు నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్ముడుపోయిన వారు వెంటనే రాజీనామా చేయాలి

కాంగ్రెస్ పార్టీకి అమ్ముడుపోయిన దమ్మలపాటి వెంకటేశ్వరరావు

దిండిగల రాజేందర్, నాదెండ్ల శ్రీనివాసరెడ్డి

ఎన్నికల సమయంలో పార్టీ ఫిరాయించడం అంటే తల్లి లాంటి బిఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసినట్టే..

బిఆర్ఎస్ పార్టీ ద్రోహి దమ్మలపాటి...

ఇల్లందు మున్సిపల్ చైర్మన్ పదవికి రాజీనామా చేయాలి ..

ఇల్లందు బిఆర్ఎస్ పార్టీ నేతల డిమాండ్



**ఇల్లందు, నవంబర్ 09 (మనం న్యూస్):** ఇల్లందు పాత బస్టాండ్ సెంటర్ లోని అయిత ఫంక్షన్ హాల్ లో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల కార్యాలయంలో గురువారం ప్రత్యేకంగా నిర్వహించిన విలేకరుల సమావేశం ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్ ఇల్లందు పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు ఎన్నికల సమయంలో పార్టీ మారడం సరైన విధానం కాదని ఒకవేళ వెళ్లాల్సిన పరిస్థితి అయితే పార్టీకి రాజీనామా చేయడం కాదు పార్టీ తరపున నువ్వు అనుభవిస్తున్న చైర్మన్ పదవికి కూడా రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు ఇల్లందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉన్న కోరం కనకయ్య ఈ మధ్యకాలంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న తుమ్మల నాగేశ్వరరావు చరిత్ర హీనులని తుమ్మల నాగేశ్వరరావు చంద్రబాబు కెసిఆర్ లకు వెన్నుపోటు పొడిచి పార్టీ ఫిరాయించిన ద్రోహి అని నిందించారు. కోరం కనకయ్య కాంగ్రెస్ పార్టీలో గెలిచి అభివృద్ధి పేరుతోటి విఆర్ఎస్ లో చేరి అనుభవించాల్సినదంతా అనుభవించి రెండవ దఫా ఎన్నికలలో ఓడిపోవడంతో సీఎం కేసీఆర్ దయతో ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అభ్యర్థన మేరకు కోరం కనకయ్యకు జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని కట్టబెట్టిన తృప్తిపడని కోరం కనకయ్య తనకంటూ ఒక ప్రత్యేక స్థాయి ఉన్న దాన్ని పక్కనపెట్టి వర్గ పోరుకు తరలిపాడు అయినా భరిస్తూ వస్తున్నా ఎన్నికల సమయం దగ్గర పడే సమయంలో పార్టీకి ద్రోహం చేస్తూ తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి చేరి అన్నం పెట్టిన పార్టీకే సున్నం పెట్టే విధంగా తయారయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి వారికి సముచిస్తా స్థానం కల్పించిన ఏనాటికైనా వీరితో ప్రమాదమేనని నిందించారు దీంతోపాటు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు ఇల్లందు నియోజకవర్గ అభ్యర్థిగా ఎమ్మెల్యే హరిప్రియ నాయకు బీఫాం ఇవ్వద్దని నియోజకవర్గ అభ్యర్థిగా టిఆర్ఎస్ పార్టీలో సమితి స్థానం కల్పించవద్దని శతవిధాల పోరాటం చేసిన పరిస్థితిని పరిశీలించిన సీఎం కేసీఆర్ ఎట్టకేలకు ఎమ్మెల్యే హరిప్రియ నాయకు ఇల్లందు నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించి అనంతరం ఇల్లందు నియోజకవర్గ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడానికి బీఫామ్ అందించారు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు కనీస రాజకీయ పరిజ్ఞానం లేని ఓ స్కూల్ టీచర్ గా ఓ కాలేజీ ప్రిన్సిపాల్ గా ఉన్న దమ్మలపాటి వెంకటేశ్వరరావును పార్టీలోకి తీసుకువచ్చి రాజకీయ ఓనమాలు నేర్పి ఇల్లందు పదో వార్డు కౌన్సిలర్ గా ఎన్నికలలో గెలిపించి గౌరవప్రదమైన ఇల్లందు మున్సిపల్ చైర్మన్ గా ఇల్లందు మున్సిపల్ సీట్లో కూర్చోబెడితే ఈరోజు ఏం జరుగుతుందో విషయం తెలుపకుండా తను తన వర్గీయులు బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి కోరం కనకయ్య తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి కండువా కప్పుకోవడం అంటే రాజకీయ ఓనమాలు నేర్పిన వారికి వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. ఏది ఏమైనప్పటికీ పార్టీకి రాజీనామా చేయడం కాదు మున్సిపల్ చైర్మన్ పదవి కూడా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ఉన్నతమైన పదవిలో ఉండి ఈ సమయంలో ఇలాంటి నిర్ణయం తీసుకున్నందుకు కొందరు కౌన్సిలర్లు సరైన నిర్ణయం కాదని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రెండో వార్డ్ కౌన్సిలర్ కటకం పద్మావతి, నాలుగో వార్డ్ కౌన్సిలర్ సయ్యద్ ఆజాం, తోట లలిత శారద, రజిత, సామల మాధవి, కడ కంచి పద్మ, సిలువేరు సత్యనారాయణ, కేవీ కృష్ణారావు, మేకల శ్యామ్, మనోహర్ తివాడి, సుధీర్ తోత్ల, నెమలి ధనలక్ష్మి. కొక్కు సరిత, గంధ్ర చంద్రావతి, స్టేషన్ బస్తి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కుమ్మరి కోటయ్య, కె సూర్యనారాయణ, స్టేషన్ బస్తీ ఆటో జానీ, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలు మారుతున్న నేతలతో...ప్రజల బేజారు

- ఎవరు ఏ పార్టీలోకి వెళ్తారో తెలియని గందరగోళం
- అటు వారు ఇటు... ఇటు ఉన్నవారు అటు
- పార్టీలు మారిన నేతలతో ఓటర్లు అయోమయం
- బుసలు కొడుతున్న అసంతృప్త నేతలు





**చర్ల, నవంబర్ 9 ( మనం న్యూస్ ):** తెలంగాణ ఎన్నికల వేడి మొదలైంది. అభ్యర్థులు నామినేషన్లు వేసి ప్రచారాలు ముమ్మారం చేస్తున్నారు. మండల నాయకులు మాత్రం తక్కువ తిన్నారా గెలుపు కోసం రాత్రి పగలు అనే తేడా లేకుండా మండలంలో ఉన్న అన్ని గ్రామాలు తిరుగుతూ తమ అభ్యర్థికి కేటాయించిన గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజల చుట్టూ తిరుగుతున్నారు. ప్రజలు మాత్రం ఎవరికీ ఓటు వేసి గెలిపించాలో తెలియని అయోమయ పరిస్థితిలో ఉన్నారు. ఉదాహరణకు.. రెండు రోజుల క్రితం ఓ నాయకుడు ప్రచారం కోసం ఓ గ్రామానికి వెళ్లారు. తమ పార్టీకే ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఇప్పుడు మరోసారి అదే నాయకుడు ఆ గ్రామానికే వెళ్లారు. కానీ ఇప్పుడు మెడలో కండువా వేరు. చేతిలో జెండా వేరు. పార్టీ వేరు. ఎందుకంటే ఆ నాయకుడు మరో పార్టీలోకి మారిపోయారు. గతంలో పొగిడిన పార్టీని ఇప్పుడు తిడుతూ.. కొత్తగా చేరిన పార్టీకి ఓట్లు వేయాలని కోరుతున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు, పార్టీ జంపింగ్ లకు ఈ ఉదంతమే నిదర్శనం. సహజంగా ఎన్నికల సమయంలో ఏ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు ఉంటే ఆ పార్టీ అధికారంలోకి వస్తుందన్న భావన నాయకుల్లో ఉంటుంది. పెద్ద నాయకులతో పాటు క్షేత్రస్థాయిలో ఉండే సర్పంచులు, ఎంపీటీసీ లు ఇలా ప్రభావం చూపగల నేతలు కూడా ఈ సమయంలో పార్టీలు మారుతుంటారు. వీరు కూడా ఓటరు నాటి పసిగట్టి, ఏ పార్టీలో ఎక్కువగా చేరికలు ఉన్నాయో? అని చూస్తుంటారు. గ్రామాలు, మండలాల వారీగా ప్రతి ఓటు విలువైనది గానే అన్ని పార్టీలు భావిస్తున్నాయి. స్థాయిని బట్టి ప్యాకేజీలు? రాజకీయ పార్టీలు మండల, గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులు, స్థానికంగా పట్టు ఉన్న నాయకులకు ప్యాకేజీలు అందుతున్నట్టు ప్రజల్లో ప్రచారం సాగుతుంది. కానీ ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో చేరతారో.. తమ పార్టీలో చేరిన లీడర్లు చివరి వరకు ఉంటారో.. పోతారో కూడా ప్రధానం పార్టీ లీడర్లకు అంతు చిక్కటం లేదు. ఇప్పటికైతే వచ్చిన వాళ్లకు వచ్చినట్లు పార్టీ కండువాలు కప్పి తమ వాళ్ళుగా ముద్ర వేసుకున్నప్పటికీ. ఎవరు ఎంతకాలం పార్టీలో ఉంటారో ఎవరు ఎప్పుడు మారుతారో తెలియని పరిస్థితి. ఏది ఏమైనా ఎవరు ఎన్ని చెప్పినా జనాల నాడిని మాత్రం ఇప్పటికీ ఎవరు కనిపెట్టలేరు అనేది సత్యం. అయోమయం పరిస్థితిలో కార్యకర్తలు తమ నాయకుడు పార్టీ మారడంతో ఈ పార్టీలో ఉండాలా లేక పార్టీ మారాలా వద్దా ఏ నిర్ణయం తీసుకోలేని అయోమయ పరిస్థితిలో కార్యకర్తలు. ఏది ఏమైనా ఎన్నికల వరకు వేచి చూడాల్సిందేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# మావోయిస్టులను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు సహకరించాలి : ఎస్సై రతీష్



**ఆళ్లపల్లి, నవంబర్ 9 (మనం న్యూస్):** మారుమూల ప్రాంతంలో అభివృద్ధికి అడ్డుకట్ట వేసి ఆదివాసీ గిరిజన ప్రజల కు అడ్డుకట్టల ఉన్న మావోయిస్టులను నిర్మూలించాలటే ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖ వారికి సహకరించలని ఎస్సై రాతీష్ తెలిపారు. మావోయిస్టులను గుర్తించే వారి ఫోటోలను గ్రామాలలో ప్రహరీ పలు గోడలకు, బ్రిడ్జి ల వద్దా అంటించామని స్థానిక ఎస్సై రతీష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమాన స్పందనంగా అపరిచిత వ్యక్తులు ఎవరైనా మండల పరిధిలో సంచరించినట్లు తెలిస్తే వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం తెలపాలని సూచించారు. అసాంఘిక వ్యక్తుల వలన అభివృద్ధికి ఆటంకమే గాని ప్రయోజనం లేదని ఇట్టి విషయాన్ని తెలుసుకుని అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జ్వరాలు సర్వే నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

**మధిర, నవంబర్ 9 (మనం న్యూస్):** మండల పరిధిలో పిహెచ్ సి దెందుకూరు డా సాయి పృథ్వీరాజ్ నాయక్ ఆధ్వర్యంలో పారా మెడికల్ బృందం ద్వారా గ్రామాల్లో పట్టణంలో వివిధ ప్రాంతంలో ఫీల్ ఆరోగ్య సిబ్బంది బృందం ల వారిగా ఇంటింటికి తిరుగుతూ డెంగీ, చికెన్ గున్య టైఫాయిడ్ ఇతర వైరల్ ఫీవర్ సర్వే జిల్లా అధికారులు ఆదేశాలు మేరకు ఆరోగ్య సిబ్బంది నిర్వహిస్తూ దోమలు పుట్టకుండా మరియు కుట్ట కుండా పరిసరాలు పరిశుభ్రం గా ఉంచుకోవాలి అని వివరిస్తున్నారు.ఈ కార్యక్రమం లో పీహెచ్ సి ఆరోగ్య సిబ్బంది సూపర్వైజర్, స్టాఫ్ ఎ ఎన్ ఎమ్ లు, హెల్త్ అసిస్టెంట్ లు ఆశ కార్యకర్తలు ఐకేపీ, మెప్మా ,జిపి సిబ్బంది పాల్గొనీ జ్వరాలు సర్వే చేస్తున్నారు.



# పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**ముదిగొండ, నవంబర్ 9(మనం న్యూస్):** రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సెంట్రల్ ఫోర్స్ వారితో ఖమ్మం జిల్లా కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ ఆదేశాల మేరకు ముదిగొండ మండలంలోని క్రిటికల్ గ్రామాలలో ముదిగొండ పోలీస్ వారు ప్రశాంతత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుటకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ ఎసిపి రవి , సీఐ రాజి రెడ్డి , ఎస్ఐ నరేష్, 50 మంది సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీస్ దాడి

**పాల్వంచ, నవంబర్ 9(మనం న్యూస్):** పట్టణ పరిధి వెంగళరావు కాలనీ శివారు లో పోలీసులు దాడి చేసారు. కాలనీ సమీపంలో పేకాట ఆడుతున్నట్లు గురువారం పట్టణ పోలీసులకు సమాచారం అందింది. పేకాట ఆడుతున్న 7గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.2 సెల్ ఫోన్ లు, రూ 6వేల 500ల నగదు స్వాదీనం చేసుకున్నారు. పట్టణ ఎస్ఐ బి రాము కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కేసీఆర్ పాలన గిరిజనులకు స్వర్ణ యుగం

### గిరిజన బిడ్డలను ఆదుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం

### మంత్రి సత్యవతి రాథోడ్



**మహబూబాబాద్, నవంబర్ 9(మనం ప్రతినిధి):** సీఎం కేసీఆర్ పాలన గిరిజనులకు స్వర్ణ యుగమని గిరిజన బిడ్డలను ఆదుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమని గత ప్రభుత్వాలు గిరిజనులను పట్టించుకోలేదు రాష్ట్ర గిరిజన స్త్రీ –శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఈనెల 11 న రాష్ట్ర స్థాయి గిరిజన ఆత్మగౌరవ సభను షామీర్పేట్ లోని ఎస్ఎన్ఆర్ పుష్పా కన్వెన్షన్ లో మధ్యాహ్నం 2:00 నిర్వహిస్తున్నట్లు ఈ సమావేశంలో మంత్రులు కేటీఆర్, హరీష్ రావు పాల్గొన్న బోతున్నట్లు తెలిపారు. 75 ఏళ్ల స్వాతంత్ర్యంలో గిరిజనులు అభివృద్ధి చెందలేదని గత ప్రభుత్వాలు గిరిజనులకు కేవలం ఓటు బ్యాంక్ గానే చూశాయని ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనులకు అండగా నిలిచారన్నారు. గిరిజన ఆదివాసీ బిడ్డల దశాబ్దాల కలను సీఎం కేసీర్ సాకారం చేశారని 3,146 తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశామని వేలది మంది గిరిజనులు పాలకులుగా తమ గ్రామాలను సమర్థవంతంగా పాలించుకుంటున్నారని అన్నారు. 6 శాతం ఉన్న గిరిజన రిజర్వేషన్లు 10% పెంచి, పోడు భూముల పట్టాలు పంపిణీ చేసన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కె దక్కుతుందన్నారు. పది శాతం రిజర్వేషన్తో గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు పెరిగాయని అంబేద్కర్ ఓవర్సీస్ పేరిట విదేశీ విద్యకు ఒక్కో విద్యార్థికి 20 లక్షల రూపాయలు ఆర్థికసాయం అందిస్తున్నామని అన్నారు. గిరిజన సంక్షేమ పాఠశాలలు గిరిజన విద్యార్థులకు వరంగా మారాయన్నారు. సీఎం కేసీఆర్ నిరుపేద గిరిజన విద్యార్థులకు కార్పొరేటు స్థాయిలో విద్యను అందిస్తుంన్నారని గిరిజన ద్రోహులు బీజేపీ కాంగ్రెస్ పార్టీలని అన్నారు. గిరిజన రిజర్వేషన్ అమలును బిజెపి అడ్డుకుంటుందన్నారు. బిజెపి కాంగ్రెస్ లకు మా గిరిజన బిడ్డలు తప్పక బుద్ధి చెప్పడం ఖాయమని కాంగ్రెస్ బిజెపిలు అమలు కానీ ఆచరణ లేని హామీలతో ప్రజల ముందుకు వస్తున్నారని వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ట్రైబల్ యూనివర్సిటీ ఇవ్వకుండా కేంద్రంలోని బీజేపీ కాలయాపన చేసి గిరిజనులకు నష్టం చేసిందని గిరిజనులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ వెంట తెలంగాణ గిరిజన బిడ్డలు ఉన్నారని మంత్రి అన్నారు. 11వ తేదీన నిర్వహించే ఆత్మగౌరవ సభకు గిరిజన ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని మంత్రి కోరారు. ఈ మీడియా సమావేశంలో ఎంపీ మలోత్ కవిత, ఎంపీపీ పద్మావతి రవి, మండల పార్టీ అధ్యక్షులు తోట లాలయ్య, బి ఆర్ ఎస్ నాయకులు.. పిచ్చిరెడ్డి , ముండ్ల రమేష్, వేణుగోపాల్ రెడ్డి, రాము నాయక్, రామచంద్రయ్య, యతి రాజు, బోడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి సభతో కాంగ్రెస్‌లో జోరు

### ప్రతి గ్రామం నుండి వందలాదిగా తరలిన ప్రజలు



**పెద్దవంగర, నవంబర్ 9 ( మనం న్యూస్ ):** పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి గురువారం పాలకుర్తిలో నామినేషన్ వేసి అనంతరం రేవంత్ రెడ్డి బహిరంగ సభ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల నుండి గ్రామ అధ్యక్షుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలివెళ్లారు. మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇందిరమ్మ కుటుంబ నేపథ్యం కాంగ్రెస్ పార్టీకి, ప్రజల సేవకే అంకితం చేసారని, ఈసారి భారీ మెజారిటీతో కాంగ్రెస్ ను గెలిపించి వారి ఋణం తీర్చుకోవాలని అన్నారు. ఆనాడు ఉద్యమ సమయంలో.. రాష్ట్రాన్ని వేరు చేస్తే తెలంగాణ ఆగమైతదని సోనియమ్మ ముందే ఊహించి అన్నది. అయినా సరే ఆమె ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. తెలంగాణ బ్రతుకులు మారలే, ఆగమయ్యే పరిస్థితి వచ్చిందని అన్నారు. తెలంగాణను కాపాడుకోవాలంటే అధికారం కాంగ్రెస్ కే అందివ్వాలని అన్నారు. అనంతరం జై కాంగ్రెస్.. జై.. జై.. కాంగ్రెస్ అంటూ నినాదాలతో మండల కేంద్రం హోరేత్తింది. పాలకుర్తికి తరలిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

**మరిపెడ, నవంబర్ 9 (మనం న్యూస్) :** ఈనెల 11న హైదరాబాదులోని పేరెట్ మైదానంలో మధ్యాహ్నం 12 గంటలకు జరిగే మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు జీన క స్వామి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక పార్టీలు ,నాయకులు మారిన ,ఎమ్మార్పీఎస్ నాయకుల తలరాతలు మాత్రం మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుదీర్ఘంగా ఉన్న హక్కుల సాధన కొరకు తలపెట్టిన మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభలకు కులాలకు ,మతాలకు, అతీతంగా ఎమ్మార్పీఎస్ నాయకులు, మేధావులు, విద్యావంతులు, మండల నలుమూలల నుండి అత్యధికంగా పాల్గొని ఈ సభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రవి ,నరేష్ , మైల్సు ర్, సిద్ధం ,అశోక్, పాపయ్య, లచ్చయ్య, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



## జోరందుకున్న నామినేషన్లు



**మరిపెడ, నవంబర్ 9(మనం న్యూస్) :** 101 డోర్నకల్ నియోజకవర్గం శాసనసభ స్థానానికి గురువారం నాలుగు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి, నరసింహారావు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం! ఖమ్మం జిల్లా ఇర్లపూడి గ్రామానికి చెందిన బాధావత్ రాజేష్ రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా మరిపెడ మండలం వెంకట్య తండా కు చెందిన గుగులోతు పార్వతి బహుజన సమాధి పార్టీ సూర్యాపేట జిల్లాకు చెందిన జాటోతు రామచంద్రనాయక్ కాంగ్రెస్ పార్టీ పోరిక ప్రమీల కాంగ్రెస్ పార్టీ ,వారు నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు. నేటి వరకు 12 నామినేషన్లు స్వీకరించినట్లు వారు ప్రకటించారు.

## ఎన్నికల నిర్వహణ లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, నవంబర్ 9 (మనం ప్రతినిధి) :** ఎన్నికల నిర్వహణ లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు బాబు రాయ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసిలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ పనితీరును జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంకతో కలిసి సందర్శించి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికల వ్యయ పరిశీలకులు నిర్వహిస్తున్న ఎన్నికల విధులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక వివరిస్తూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ సి విజిల్ యాప్ 1950 కాల్ సెంటర్ మీడియా మోనిటరింగ్ సర్టిఫికేషన్ కమిటీ సువిధ యాప్ పర్మిషన్స్ స్టాటిస్టికల్ సర్వే టీమ్స్ ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్ పనితీరును తెలియజేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లా యంత్రాంగం పోలీసు యంత్రాంగంతో సమన్వయంతో పనులు చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు బాబు రాయ కాల్ సెంటర్ నిర్వహణతీరును జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ తో సందర్శించి పరిశీలించారు. అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వ్యయ పరిశీలకులు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్ జిల్లా నోడల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటువెయ్యండి

### ఎన్నికల ప్రచారంలో డి.యస్ రెడ్యానాయక్



**దంతాలపల్లి నవంబర్09 (మనంన్యూస్) :** నియోజకవర్గంలో తాము చేస్తున్న అభివృద్ధిని ఆలోచించి ఈ ఎన్నికలలో ఓటు వేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు.ఎన్నికల ప్రచారం లో భాగంగా పెద్దముప్పారం, రామనుజపురం, వేములపల్లి, గున్నె పల్లి, ఈసందర్భంగా దంతాలపల్లి మండలంలోని పలుగ్రామాల్లో ఎమ్మెల్యే రెడ్యానాయక్ పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద ముప్పారం గ్రామాల్లో రోడ్లను నిర్మించామని, గ్రామంలో రెడ్యానాయక్ మాత్రమే అభివృద్ధి చేశాడని, ఓటు అడిగే హక్కు కేవలం బిఆరెస్ పార్టీకే ఉందని అన్నారు. ఓటువేసేటప్పుడు ఎవరు అందుబాటులో వుంటారో ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. ఎవరికి వాళ్లే ముఖ్యమంత్రులని చెప్పుకునేవారు అభివృద్ధి చేయలేరని అన్నారు, రైతులకు మూడుగంటల కరెంట్ ఇవ్వాలని చెప్పినవారు కావాలా?, 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చేవాళ్ళు కావాలా అని రెడ్యా అన్నారు. ఇచ్చిన హామీ మేరకు చెరువుకు నీళ్లు తీసుకొని వచ్చే విదంగా చెక్ డ్యామ్ మంజూరు చేయిస్తానని ,తనకు పెద్దముప్పారం గ్రామం సెంటిమెంట్ అనీ, మొట్టమొదటగా ఇక్కడి నుంచి ప్రచారం ప్రారంభించానని ,నియోజకవర్గంలో సరైన నాయకుడిని తాను మాత్రమే నని ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో తో గెలిపించాలని రెడ్యానాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పి వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ వొలాద్రి ఉమా మల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ధర్మారపువేణు, బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు కొమ్మినేని రవిందర్, డిశాల సంజీవ గ్రామ సర్పంచ్ నూకల హిమబింధు, ఎంపిటిసి పద్మ, రెపోని సర్పంచ్గ శైలజ వెంకట్ రెడ్డి, గు న్నపల్లి సర్పంచ్ వెంకట్ నారాయణ గౌడ్, కుమ్మరికుంట్ల సర్పంచ్ అల్లం కృష్ణ,గ్రామ పార్టీ అధ్యక్షుడు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



# హరిసింగ్ ధైర్యం ఉంటే పాలేరులో పోటీ చేయ్

**ప్రజాస్వామ్య దేశంలో ఎవ్వరైనా ఎక్కడైనా ప్రచారం చేయొచ్చు**

**దిగజారుడు మాటలు మానుకోవాలి**

**హరిసింగ్ అనుచిత మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం: జడ్పీటిసి జాటోత్ ఝాన్సీ**



**గార్ల నవంబర్ 9 (మనం న్యూస్):** పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎక్కడ పోటీ చేస్తే అక్కడ నుండి పోటీ చేస్తానని ప్రగల్భాలు పలికిన హరిసింగ్ నాయక్ ధైర్యం ఉంటే నేడు పాలేరులో నామినేషన్ వేసి పోటీలో నిలబడాలని గార్ల మండల జడ్పీటిసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి సవాల్ విసిరారు. గురువారం స్థానిక పొంగులేటి కోరం క్యాంప్ కార్యాలయంలో గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ఎంపీ కాంగ్రెస్ పార్టీ ప్రచార కోకన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇల్లందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య గార్ల పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాదులపై ఎమ్మెల్యే భర్త ఏఎంసి చైర్మన్ హరిసింగ్ నాయక్ చేసిన అనుచిత మాటలను గార్ల మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఎవ్వరైనా ఎక్కడికైనా వెళ్లి ప్రచారం చేసుకోవచ్చని హరి సింగ్ నాయక్ శ్రీనివాస్ రెడ్డిని అనే ముందు ఇల్లందు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిలుగా ఉన్న నాయకులు ఎక్కడి వారో తెలుసుకొని మాట్లాడాలని హరి సింగ్ నాయక్ తన స్థాయిని మరిచిపోయి ప్రవర్తిస్తున్నారని దిగజారుడు మాటలను ఇప్పటికైనా మానుకోవాలని వారు హెచ్చరించారు. గతంలో ఇల్లందులో విలేకరుల సమావేశంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎక్కడ పోటీ చేస్తే అక్కడినుండి హరి సింగ్ నాయక్ పోటీ చేస్తానని చెప్పి ఇంతవరకు నామినేషన్ వేయలేదని ఇప్పటికైనా పాలేరులో నామినేషన్ వేసి మాట నిలుపుకోవాలని ఎద్దేవ చేశారు.సంతలో అమ్ముడు పోయే వాళ్ళం మేము కాదని 2018 ఎన్నికల తరువాత అభివృద్ధి పేరుతో ముఖ్యమంత్రి కేసీఆర్ కాడ కోట్ల రూపాయలు తీసుకొని అమ్ముడు పోయిన చరిత్ర మీదని ఆరోపించారు. 2014 నుండి టిఆర్ఎస్ పార్టీని ఇల్లందు నియోజకవర్గంలో ముందుకు తీసుకువెళ్లిన వ్యక్తి కోరం కనకయ్యని ఆయన కాలంలోనే మండలంలో 80 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని కేవలం మీరు వాటిని లబ్ధిదారులకు అందించడం మాత్రమే జరిగిందని మీ హయాంలో మండలానికి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లైన మంజూరు చేయించగలిగారా అని వారు ప్రశ్నించారు. మీ చేతకాని తనం వలన మండలంలో ఒక్కరికి కూడా దళిత బంధు గృహలక్ష్మి పథకాలు అందలేదని అన్నారు. గిరిజన సామాజిక వర్గమని నాడు గిరిజనుల అంతా ఏకమై హరి ప్రియను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నేడు వారిపైనే అక్రమ కేసులు పెట్టించి అన్యాయం చేశారని ఇప్పుడు వారంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య వైపు వస్తున్నారని ఓర్వలేక హరి సింగ్ నాయక్ చిల్లర మాటలు మాట్లాడుతున్నారని వారు అన్నారు. కేవలం ఎన్నికలు వస్తున్నందునే రాంపురం మద్దివంచ గ్రామ పంచాయతీల ప్రజల ఓట్ల కోసం పాకాల ఏటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారని ఆ విషయం అక్కడి ప్రజలకు తెలుసునని మీ మాయమాటలను ప్రజలు ఇక నమ్మే పరిస్థితి లేదని వచ్చే ఎన్నికలలో గార్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్యకు భారీ మెజారిటీ ఇచ్చి ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించేందుకు అటు ప్రజలు ఇటు కార్యకర్తలు కంకణబద్ధులై ఉన్నారని అన్నారు. బిఆర్ఎస్ బిజెపి పార్టీలు ఏకమై పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని నేరుగా ఎదుర్కోనే సత్తాలేక ఉద్దేశపూర్వకంగా పొంగులేటిని ఇబ్బంది పెట్టేందుకు ఐటి దాడులు నిర్వహిస్తున్నారని ఈ దాడులను గార్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖండిస్తున్నామని అన్నారు.ఈ సమావేశంలో ఇల్లందు మాజీ మార్కెట్ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు ,సొసైటీ డైరెక్టర్ ఆడపు వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ కన్వీనర్ సుందర్, ఎస్టీ సెల్ కన్వీనర్ పర్తియా, సీనియర్ నాయకులు సురేష్ యాదవ్ , గుగులోత్ శ్రీను,శ్రీనివాస్ యాదవ్, పృధ్వి , కోళ్ల కుమార్ గౌడ్, పాషా, మీరా పటాన్, వీరస్వామి, నాగరాజు, అశోక్, సురేష్, వీరేందర్, లెనిన్, బాధవత్ రవి పాల్గొన్నారు.

## మండలంలో ఫోటో ఫ్లాగ్ మార్చ్



**గార్ల నవంబర్ 9 (మనం న్యూస్):** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న ఆధ్వర్యంలో బిఎస్ఎఫ్ సిబ్బంది, పోలీస్ సిబ్బందిచే మండల వ్యాప్తంగా గురువారం ఫోటో ఫ్లాగ్ మార్చ్ కవాత్తు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ వెంకన్న మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో ప్రాధాన్యతనిస్తుందని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.అనంతరం మండలంలోని ముఖ్య కూడల్లలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ బాలాజీ, కానిస్టేబుల్ మంగీలాల్, లక్ష్మణ్, హోమ్ గార్డు రాము, బిఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వెంకట్ లాల్ జన్మదిన వేడుకలు

**గార్ల, నవంబర్ 9 (మనం న్యూస్) :** గార్ల మండల మాజీ ఎంపిపి ముల్కనూరు ఎంపిటీసి కాంగ్రెస్



పార్టీ ఇల్లందు నియోజకవర్గ నాయకులు మాలోత్ వెంకట్ లాల్ జన్మదిన వేడుకలను గార్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యకర్తలు ఏర్పాటు చేసిన కెక్ ను వెంకట్ లాల్ చేత కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కెక్ ను పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు.

## జన సముద్రంలా మారిన పాలకుర్తి పట్టణం

**తొర్రూర్, నవంబర్ 9 (మనం న్యూస్):** పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా యశస్వినిరెడ్డి నామినేషన్ కార్యక్రమాని కి పోటెత్తిన పాలకుర్తి ప్రజానికం భారీ గా తరలివచ్చారు. కార్యక్రమం లో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పట్టణ కేంద్రం లో ఉన్న సోమేశ్వరలక్ష్మీనరసింహ స్వామి దేవాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి యశస్వినిరెడ్డి మాట్లాడుతూ గత నలబ్బై సంవత్సరాలు గా రాజకీయాలకు సంబంధం లేకుండ మా ప్రాంత ప్రజల కష్టాల ను తీర్చడానికి మా అత్త - మామ ఝాన్సీ-రాజేందర్ రెడ్డి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడు తున్నారు.పాలకుర్తి నియోజక వర్గం మరింత గా అభివృద్ధి చేయాలనీ ఆలోచన తో మా అత్త గారు కాంగ్రెస్ పార్టీ నుండి పాలకుర్తి నియోజక వర్గం నుండి పోటీ చేయాలనుకున్నారు. కానీ కొందరు మా అత్త గారు పోటీ లో ఉంటే వారు గెలవలేము అన్న భయం తో, రాజకీయం గా ఎదుర్కోలేక వ్యక్తి గత టెక్నికల్ కారణాలు సృష్టించి మా అత్త గారిని పోటీ లో లేకుండ చేశారు.కాని మా అత్త గారి ఝాన్సీరెడ్డి ఆశయ సాధన కోసం, పాలకుర్తి నియోజక వర్గం అభివృద్ధి ద్యేయం గా,మీ అందరి ఆడ బిడ్డ గా,ఝాన్సీ రెడ్డి కోడలు గా,ప్రతి నిత్యం మీతోనే ఉండాలని,మీ మధ్య ఉండాలని,మీ కుటుంబం లో ఒక భాగ్య స్వామినే,మీ కష్టాల ను తీర్చడానికి పాలకుర్తి నియోజక వర్గాని మరింత గా అభివృద్ధి పథం లో ముందుకు నడిపించడానికి,మీ అందరి ఆశీస్సులతో,ఆశీర్వాదం తో రాబోయే ఎన్నికల పాలకుర్తి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా మీ ముందుకు వస్తున్నాను.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డప్పుడు మిగులు బడ్జెట్ తో, ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్ప గా మార్చిన ఘనత కెసిఆర్ కుటుంబంది.తెలంగాణ రాష్ట్రం లో గత తొమ్మిది సంవత్సరాలు గా కెసిఆర్ కుటుంబం,పాలకుర్తి నియోజక వర్గం లో దయాకర్ రావు ప్రజల సొమ్మును దోచుకున్నారు తప్పితే, ప్రజల కు చేసింది ఏమీ లేదు, దయాకర్ రావు అధికార దుర్వినియోగానికి పాల్పడి వేల ఎకరాల భూమిని,కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని తన సొంత ఖాత లో వేసుకున్నాడు తప్పితే పాలకుర్తి నియోజక వర్గానికి చేసింది ఏమీ లేదు.పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్న దయాకర్ రావు, పేరు కి మంత్రి తప్ప నియోజక వర్గం లో ఒక డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కానీ, మహిళా సాధికారత కోసం ఎలాంటి కార్యక్రమాలు కానీ, నిరుద్యోగ యువత కోసం, చదువు కునే విద్యార్థుల కోసం, రైతన్నల కోసం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమం చేపట్ట లేదు.ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టక పోగా ఎన్నికల ముందు దళిత బంధు, బిసి బంధు,గృహ లక్ష్మి



అంటూ మోస పూరిత హామిల తో ఓట్లు వేయించుకునే పనులు దయాకర్ రావు చేస్తున్నాడు.మోస పూరిత హామీల తో, ప్రజల ను మోసం చేస్తూ, పబ్బం గడుపుతున్న దయాకర్ రావు ని పాలకుర్తి నియోజక వర్గం నుండి తరిమికొట్టే రోజులు దగ్గర లోనే ఉన్నాయి.వీర నారి చాకలి ఐలమ్మ పుట్టిన గడ్డ,ఈ పాలకుర్తి గడ్డ.. ఆనాడు రజాకార్ల ను ఊరికించి తరిమి కొట్టిన ఘనత చాకలి ఐలమ్మ ది, చాకలి ఐలమ్మ స్ఫూర్తి తో ఇప్పటి నయా నిజం కెసిఆర్ ని, పాలకుర్తి లో దయాకర్ రావు ని తరిమి కొట్టేందుకు ప్రజలందరు సిద్ధం గా ఉండాలి.కొత్త సంవత్సరం, కొత్త ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కర్ణాటక రాష్ట్రం లో లాగా ఆరు గ్యారెంటీ కార్డులను వెంటనే అమల్లోకి తీసు కొస్తాను.కాంగ్రెస్ పార్టీ చెప్పింది అంటే, కచ్చితంగా చేసి తీరుతుంది. అందుకు నిదర్శనం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం.ప్రతి ఒక్కరు ఓటు వేసే ముందు ఒక్క సారి ఆలోచించండి. రాష్ట్రం లో బిఆర్ఎస్ ప్రభుత్వాని కి తొమ్మిది సంవత్సరాలు, పాలకుర్తి నియోజక వర్గం లో దయాకర్ రావు కు పదేహేను సంవత్సరాలు అవకాశం ఇచ్చారు.తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కి ఒక్క అవకాశం ఇవ్వండి.తొమ్మిది సంవత్సరాలలో చేయని అభివృద్ధి ఐదు సంవత్సరాల లో చేసి చూపిస్తా.ఈ ఇరవై రోజులు ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేయండి,రాబోయే ఐదు సంవత్సరాలు మీ కోసం పనిచేస్తా.నేను ఎంఎల్ఏ గెలిచిన తర్వాత నాకు వచ్చే జీతాన్ని కూధ పాలకుర్తి నియోజక వర్గ ప్రజల అభివృద్ధి కోసమే ఉపయోగిస్తా,రాబోయే ఎన్నికల లో ఈ దగా కోర్ దయాకర్ రావుని తరిమి కొట్టేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ గెలుపుకై బూత్ స్థాయి నుండి ఒక సైనికుని లాగా పనిచేయాలి.

# కొండను తవ్వి...ఎలుకనూ పట్టలేకపోయారు...

## ఐటి సోదాలపై పొంగులేటి వ్యాఖ్య



**ఖమ్మం, నవంబర్ 9(మనం బ్యూరో):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాపై కక్షకట్టి బందిపోట్లు ఇంటిమీద పడ్డట్టుగా నాపై, నా బంధువుల ఇళ్లు, సంస్థలపై ఐటీ దాడులు చేస్తున్నారని కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ఖమ్మంలో తన నివాసం వద్ద మీడియాతో మాట్లాడిన పొంగులేటి.. నారాయణపురంలో 83 ఏళ్ల నా తల్లి నివాసం ఉంటున్న ఇంటిలో కూడా ఎంత బీభత్సం చేయాలో అంత చేశారని, కొండను తవ్వి కనీసం ఎలుకను కూడా పట్టలేకపోయారని అన్నారు. 29 చోట్ల సోదాలు జరిపితే 2 చోట్ల ముగిశాయని చెప్పారు. తన వద్ద భారీగా డబ్బులు ఉన్నాయని ఏదో దుష్ప్రచారం చేసి చివరకు లక్ష రూపాయలు కూడా పట్టుకోలేకపోయారన్నారు. నా ఉద్యోగులను, బంధువులను హౌస్ అరెస్ట్ చేశారని వారిలో కొంతమందిపై చేయి కూడా చేసుకున్నట్లు తెలుస్తోందన్నారు. ఎవరెవరిని కొట్టి ఏమేం రాయించుకున్నారో తెలుస్తుందన్నారు. ఖమ్మం ఇళ్లు, నారాయపురంలో తనిఖీలు చేసి డాక్యుమెంట్లు తీసుకుని నా సతీమణి, నా కుమారుడు, నా తమ్ముడిని ఐటీ అధికారులు వారి కారులోనే హైదరాబాద్కు తీసుకువెళ్లారని చెప్పారు. నా అనుచరుల రియాక్షన్కు భయపడి నన్ను హైదరాబాద్ తీసుకెళ్లకుండా ఇక్కడే వదిలేశారన్నారు. షెడ్యూల్ ప్రకారం ఇవాళ్టి ప్రచారానికి కూడా నన్ను వెళ్లనివ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్లో చేరే రోజే తనకు ఇలాంటి దాడులు జరుగుతాయని తెలుసునన్నారు. తన కార్యకర్తలను కాపాడుకునే విషయం తనకు తెలుసన్నారు. తప్పు చేయలేదు కాబట్టే నేను ధైర్యంగా ఉన్నానన్నారు. ఐటీ దాడులను చూస్తే కాంగ్రెస్ అధికారంలోకి రాబోతున్నదని స్పష్టంగా అర్థం అవుతోందన్నారు. నామినేషన్ల ప్రక్రియ నుంచే అడ్డుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని ఇది సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయం అన్నారు. దర్యాప్తు సంస్థలు రెయిడ్స్ చేయడానికి కేవలం కాంగ్రెస్ నాయకులే కనిపిస్తున్నారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులపై తనిఖీలు ఎందుకు జరగడం లేదన్నారు. అధికారంలో ఉండి లక్షలాది కోట్లు దోచుకుంటున్న బీఆర్ఎస్ నేతలను వదిలేసి పదేళ్లుగా అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ నేతలపై పడుతున్నారని దుయ్యబట్టారు.

# మీ బిడ్డగా ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలి

## డాక్టర్ మట్టా రాగమయి
## స్థానికురాలిగా, మీ కుటుంబ సేవకురాలిగా
## ఒక్కసారి అవకాశం ఇవ్వాలని వినతి



**సత్తుపల్లి, నవంబర్ 09(మనం న్యూస్):** స్థానిక నాయకురాలుగా మీ బిడ్డగా రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని డాక్టర్ మట్టా రాగమయి కోరారు. గురువారం నామినేషన్ సందర్భంగా స్థానిక వెంకటేశ్వర టాకీస్ రోడ్డు నుంచి స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ దాఖలు చేశారు, ఈ సందర్భంగా స్థానిక రింగ్ సెంటర్లో ఆమె మాట్లాడుతూ , మీ కుటుంబంలో బిడ్డగా మీ సేవకురాలుగా ప్రజల మనిషిగా రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుపై మీ పవిత్రమైన అమూల్యమైన ఓటు ముద్ర వేసి భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో చల్లగుల్ల నరసింహారావు, కొత్తూరు ప్రభాకర్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, మలిరెడ్డి మురళి రెడ్డి, ఎండి కమల్ పాషా, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు తోపాటు మట్టా అభిమానులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పలు మండలాల నుంచి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.



# మధిర నియోజకవర్గం నా ప్రాణం

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధికి కృషి చేశానని వివరించారు.ప్రశ్నించే వాడిగా ఉండి చింతకానిలో దళిత మహిళ మరియమ్మను పోలీసులు చిత్రహింసలు పెట్టి లాకాప్ లో చంపితే ఖమ్మం నుంచి హైదరాబాద్ వరకు ప్రభుత్వ కోటలు కదిలించి,భూమిలో పూడ్చిపెట్టిన మరియమ్మ శవాన్ని బయటకు తీయించి న్యాయం జరిగేంతవరకు ప్రభుత్వాన్ని గడగడలాడించానని చెప్పారు. మరియమ్మ లాకప్ డెత్ న్యాయ పోరాటంలో భాగంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిన ఫలితమే దళిత బంధు పథకం వచ్చిందని వివరించారు. పోలీసులు చిత్రహింసలు పెట్టి మరియమ్మను చంపితే నువ్వు ఎక్కడున్నావ్ ? ఏం చేశావు? అంటూ బిఆర్ఎస్ అభ్యర్థి కమల్ రాజు పై పరోక్షంగా విమర్శలు గుప్పించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు గజ్వేల్ లో ప్రజల నుంచి సెగ తాకడంతో కామారెడ్డికి పారిపోయాడని, ప్రజల సెగ తట్టుకోలేక ఆ పెద్దాయన పారిపోతేనే అతి గతి లేదని మధిరలో ఈయన ఎంత? అని ఎద్దేవా చేశారు. మా గొంతుకై శాసనసభలో మాట్లాడి సమస్యలు తీర్చాలని ప్రజల ప్రతినిధిగా ఎమ్మెల్యేను హైదరాబాదుకు ప్రజలు పంపిస్తారు. కానీ ఇక్కడే ఉండాలని, ప్రజలు ఓట్లు వేసిన నాకు పనిచేయడం చేత కాదు. మీ చుట్టూ తిరుగుతా అంటే ఆ పదవి ఉంటే ఏంటి? లేకుంటే ఏంటి? అని అన్నారు. భట్టి విక్రమార్క ఎక్కడున్న ప్రజల కోసమే పని చేస్తాడని ఎవరికి భయపడడని అన్నారు.మధిర అంటే ఆషామాషీ కాదు. పోరాటాల గడ్డ, స్వాతంత్ర సంగ్రామ పోరాటంలోనైనా, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలైన మధిర గులాంలాగా బతకలేదని. ఎదిరించి ప్రశ్నించి, పోరాడిందన్నారు. అలాంటి చరిత్ర ఉన్న మధిర ప్రజలను తలదించుకునేలా ఎప్పుడు చేయనని, తల ఎత్తుకునేలానే గౌరవం పెంచే విధంగానే పనిచేస్తానని వెల్లడించారు.కరోనా విపత్కర పరిస్థితుల్లో బయటకు రావడానికి భయపడుతున్న పరిస్థితుల్లో ప్రజలకు కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను పర్యటించి పేదలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చానని చెప్పారు.రాష్ట్రంలో ఏ సమస్య వచ్చినా.. ఏ కష్టం వచ్చినా వాటిని తీర్చడానికి ముందు ఉన్నట్లు వెల్లడించారు.మధిర ఓటర్లు ఇచ్చిన అవకాశంతో రాష్ట్ర ప్రజల కడగండ్లు తీర్చే ప్రయత్నం చేశానని వివరించారు.మధిర నియోజకవర్గంలో ముదిగొండ నుంచి ఎర్రుపాలెం వరకు పాదయాత్ర చేసిన సమయంలో ప్రజలు ఇండ్ల కోసం, ఇంటి స్థలాల కోసం, యువత కొలువుల కోసం, కొందరు ఆరోగ్య సమస్యలతో మరికొందరు సమస్యలను చెప్పుకున్నారు. ఇవే సమస్యలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నాయని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు 1365 కిలోమీటర్లు పాదయాత్ర చేశానని, అందులో వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారం కొరకే కాంగ్రెస్ పెద్దలతో మాట్లాడి ఆరు గ్యారెంటీలు తీసుకువచ్చానని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మధిర నియోజకవర్గంలో పరిశ్రమలు విద్యాసంస్థలు వ్యవసాయ పరిశ్రమలు అండర్ డ్రైనేజీ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ విజయం కోసం సిపిఐ తెలుగుదేశం పార్టీలు మద్దతు ఇచ్చినందుకు కృతజ్ఞతలు చెప్పారు.

# పొంగులేటి ఇంట్లో ఐటి సోదాలు

(మొదటి పేజీ తరువాయి)

వెంటనే పొంగులేటి తిరిగి ఇంటికి చేరుకున్నారు. రాఘవ నిలయంలో ఐటీ అధికారుల ముందు ఆయన హాజరయ్యారు. ఐటీ అధికారులు ఇచ్చిన సమయానికే నామినేషన్ దాఖలు కార్యక్రమం పూర్తి చేసుకుని ఐటీ అధికారుల ముందు శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. తనపై ఐటీ దాడులు ఉండొచ్చునని మూడు రోజుల క్రితమే పొంగులేటి ప్రకటించారు. ఆయన చెప్పినట్లుగానే ఐటీ అధికారులు సోదాలు చేశారు.

**ఇసికి ఫిర్యాదు చేసిన పొంగులేటి**

నామినేషన్ దాఖలు చేయనున్నానని తెలిసి కుట్ర పూరిత కోణంలో, నామినేషన్ను అడ్డుకునేందుకు ఐటి సోదాలు నిర్వహించారని, బిఆర్ఎస్ బీజేపీ ఫెవికాల్ బంధం ఏంటి అనేది దీంతో బయటపడిందని పొంగులేటి పేర్కొన్నారు. నామినేషన్ ని అడ్డుకోవాలనుకోడం చూస్తుంటే బిఆర్ఎస్కు భయం పట్టుకున్నట్లు కనబడుతోందన్నారు. ఈ మేరకు ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేశారు.







నామినేషన్ వేస్తున్న సండ్ర వెంకటవీరయ్య



నామినేషన్ వేస్తున్న మట్టా రాగమయి

నామినేషన్ వేస్తున్న మదన్‌లాల్



నామినేషన్ వేస్తున్న మల్లు భట్టి విక్రమార్క


నామినేషన్ వేస్తున్న పొదెం వీరయ్య